


# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్ ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 20-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 277 రూ॥ 6.00


# తెలంగాణ కాంగ్రెస్‌కు వరం... రేవంత్ పొంగులేటి ద్వయం!




## విజేతల విశ్వరూపం.. ఎన్నికలన్నీ ఘన విజయం!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- రాజకీయ ఉక్కు సంకల్పం..రేవంత్ రెడ్డి నాయకత్వం.
- కాంగ్రెస్ కు కంచు కవచం..ఈ ఇద్దరి నాయకత్వం.
- సీఎం. రేవంత్ రెడ్డి నాయకత్వపాలనకు నిదర్శనం.
- కాలానికి ఎదురీదిన రేవంత్ రాజకీయ పోరాటం.
- రాజకీయంగా అలుపెరుగని ఆత్మ విశ్వాసం.
- సమర్థ నాయకత్వానికి సీఎం రేవంత్ చిహ్నం.
- ఒడిదొడుకులెన్ని ఎదురైనా మొక్కవోని ధైర్యం.
- ఎప్పటికైనా ఏదో ఒక రోజు తనదౌతుందన్న నమ్మకం.
- ఏకలవ్య రాజకీయాలతో రేవంత్ ఎదురు లేకుండా ఎదిగిన వైనం.
- రాజకీయ సమరంలో విజేయుడై నిలిచిన అభినవ సామ్రాజ్యం.
- తెగింపు తో రేవంత్ కు విజయాలు దాసోహం.
- కడుపు నిండా కత్తులు పెట్టుకున్న వారిని ఓడించిన చాణక్యం.
- తోడేవరు లేకున్నా తానే కోట్లమంది బలవంతులకు సమానం.
- కాంగ్రెస్ లో నెగ్గుకు రావడం అంత సులువు కానీ వ్యవహారం.
- అన్నింటినీ అధిగమిస్తూ కుర్చీ ఎక్కిన సీఎం రేవంత్ సామర్థ్యం.
- తెలంగాణా రాజకీయాలలో ఎదురు లేని రాజకీయ శక్తికి నిలువెత్తు సాక్ష్యం.
- తిరుగు లేని నాయకత్వానికి తెలంగాణా సమర నాదం.
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోడుతో ఐక్యతకు నిదర్శనం.
- ఖమ్మం నుంచి పొంగులేటి, పాలమూరు నుంచి సీఎం రాజకీయ వేట గెలుపుకు సంకేతం.
- పంచాయతీ ఎన్నికలతో మరింత పాటిష్టంగా నాయకత్వ ద్వయం.
- మున్సిపల్ ఎన్నికలలో ఇద్దరి తిరుగు లేని విజయం.



## కాంగ్రెస్ కు రెండు కళ్లుగా సాగుతున్న ప్రయాణం.

హైదరాబాద్, నేటిధాత్రి:

కృషి వుంటే మనుషులు రుషులౌతారు. మహా పురుషులౌతారు అన్నట్లే ఈ ఇద్దరూ ఇద్దరే. ఇద్దరూ తమ పట్టుదలతో ఎదిగిన వారే. అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నవారే. పట్టుదలకు మారు పేరుగా నిలిచిన వారే. ఈ ఇద్దరూ ఎవరి సహకారంతో ఎదిగిన వారు కాదు. ఎవరో నిలబెడితే తెలిచిన వారు కాదు. ఎవరికి వారు, తమ స్వంత శక్తియుక్తులతో రాజకీయాల్లోకి వచ్చినవారు. ఎదిగిన వారు. తమ శక్తి యుక్తులు ప్రదర్శించిన వారు. ఇప్పుడు రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్నారు. ఆ ఇద్దరూ సిఎం. రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. ఈ ఇద్దరి రాజకీయాల్లో కొన్ని సారూప్యతలున్నాయి. ఇద్దరూ స్వయం కృషితో ఎదిగిన నాయకులు. తాము నాయకులుగా ఎదగడానికి ఎవరి దగ్గర సాగిలపడిన వారు కాదు. ఎవరినో సీట్లు కోసం ప్రాదేయపడాల్సిన అవసరాలు వచ్చిన వారు కాదు. వారి తమ శక్తి సామార్ధ్యాలను నిరూపించుకొని నాయకులుగా ఎదిగినవారు. ఎదిగి నిలదొక్కుకున్నవాళ్లు. రాష్ట్ర రాజకీయాల చరిత్రను మార్చినవారు. తెలంగాణ రాజకీయ కొత్త చరిత్రను లిఖించిన వారు. అవును. ఈ ఇద్దరి రాజకీయ ప్రస్తానం అంత సాఫీగా సాగలేదు. ఎత్తులు, పల్లాలు చూడాల్సి వచ్చినా అది వారి వల్ల జరగలేదు. వారు రాటు దేలడానికి జరిగిందనే చెప్పాలి. వారి స్వయంకృతాపరాదం ఏమీ లేదు. కాని నమ్మించి మోసం చేయాలనుకున్నారు. కాని మోసం చేయాలనుకున్న వారు ఆఖరుకు ఆగమయ్యారు. ఈ ఇద్దరు నాయకులు తెలంగాణలో హీరోలయ్యారు. రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్నారు. పాలన సాగిస్తున్నారు. పార్టీని పటిష్ట పరుస్తున్నారు. పార్టీకి మరింత బలమైన పునాదులు వేస్తున్నారు. ఏ ఎన్నిక వచ్చినా పార్టీని విజయ తీరాలకు చేర్చుతున్నారు. ఎవరికి వారు తమను తాము రుజువు చేసుకుంటున్నారు. సిఎం. రేవంత్ రెడ్డి మొత్తం తెలంగాణలో తమ ప్రాభల్యాన్ని చూపిస్తున్నారు. ఎదురులేని నేతలుగా ఎదుగుతున్నారు. తిరుగులేని రాజకీయ శక్తులుగా మారుతున్నారు. ఎవరి నోట విన్నా అదే మాట అంటున్నారు. ఇద్దరి రాజకీయ ప్రస్తానాలు ఒకసారి చూసుకుంటే ఒంటరి రాజకీయ ప్రయాణం మొదలుపెట్టిన నాయకుడు సిఎం. రేవంత్‌రెడ్డి. ఎవరి తోడు కోసం చూడలేదు. ఎవరి అండ కోసం ఆరాటపడలేదు. ఎవరో టికెట్ ఇవ్వాలని కోరుకోలేదు. తనను తాను స్వయం ప్రకాశ శక్తిగా ఎదిగారు. ముందు ఇండిపెండెంటుగా జడ్పీటీసిగా గెలిచి తెలంగాణ రాజకీయాల్లో ఒక సంచనలం నమోదు చేశారు. అలా జడ్పీటీసిగా ఎన్నికైన కొద్ది కాలానికే ఏకంగా స్దానిక సంస్ధల ఎమ్మెల్సీగా ఎన్నికై అందరి దృష్టిని ఆకర్షించారు. ఏ పార్టీ అండ లేకుండా, రాజకీయ పార్టీలకు దీటైన రాజకీయం ఆనాడే చేశారు. బలమైన పార్టీలను ఆనాడే డీకొన్నారు. ఎవరూ ఊహించని విజయం సాదించారు. సహజంగా పట్టభద్రుల ఎన్నికలో ఇండిపెండెంట్లు విజయం సాధించడం ఒక వేరు. కాని పార్టీ సభ్యులు తమ పార్టీలకు కాదని, ఇండిపెండెంటుగా పోటీ చేసిన రేవంత్‌రెడ్డిని గెలిపించడం అంటే మాటలు కాదు. ఆ విజయం అంత సామాన్యమైంది కాదు. అలా గెలిచిన రేవంత్‌రెడ్డిని అప్పటి తెలుగుదేశం పార్టీ ఆహ్వానించింది. పార్టీలో చేర్చుకున్నది. ఆ తర్వాత 2009లో అసెంబ్లీ టికెట్ ఇచ్చింది. అతి తక్కువ సమయంలో జడ్పీటిసి, ఎమ్మెల్సీ, ఆ వెంటనే ఎమ్మెల్యే అయిన ఏకైక నాయకుడు రేవంత్‌రెడ్డి. జడ్పీటీసిగా పూర్తి కాలం పనిచేయాల్సిన అసవరం రాలేదు. ఎమ్మెల్సీగా పూర్తి కాలం అవసరం లేకుండాపోయింది. ఎమ్మెల్యే అయ్యే ఛాన్సు వచ్చింది. ఇలా అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. అతి చిన్న వయసులోనే ఆయన రాష్ట్ర స్దాయి నాయకుడిగా ఎదిగారు. చంద్రబాబుకు సన్నిహితుడయ్యారు. పార్టీలో సీనియర్లను దాటిపోయారు. అలా తన రాజకీయ ప్రస్తానాన్ని ఒక్కో మెట్టు ఎంచుకుంటూ, ఎక్కుకుంటూ ముందుకు వెళ్లారు. రాష్ట్ర విభజన తర్వాత ఆయన కొంత కాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరుతూనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు అయ్యారు. పార్లమెంటు సభ్యుడిగా వుంటూ, పార్టీ ప్రెసిడెంటు అయ్యారు. పార్టీకి వెయ్యేనుగుల బలం తెచ్చారు. ఆఖరుకు పార్టీని అదికారంలోకి తీసుకొచ్చిన నాయకుడయ్యారు. రాష్టానికి రెండో సిఎం. అయ్యారు. తన లక్ష్యాన్ని చేరుకున్నారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్య పాలకుడుగా తన సేవ అందిస్తుందిస్తున్నారు. తాను మండలో అడుగుపెట్టిన తొలి రోజు మీరు ఏమవ్వాలని రాజకీయాలోకి వచ్చారని మరో ఎమ్మెల్సీ అడిగితే సిఎం. అవుతానని అన్నారట. అప్పుడే తదాస్తు దేవతలు తదాస్తు అన్నాట్టున్నారు. అందుకే అతి తక్కువ సమయంలో రాష్ట్ర నేతగా సిఎం. రేవంత్ రెడ్డి ఎదిగారు. అయినా ఆ సీటు ఊకూకనే రాలేదు. అనేక అవరోధాలను దాటుకుంటూ వచ్చారు. అడుగడుగునా అటు సొంత పార్టీలోనూ, అప్పటి పాలకులతోనూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినా గుండె ధైర్యం చెదరలేదు. ఆయన ఎంచుకున్న మార్గం మార్చుకోలేదు. తన దారిని మరింత రహదారి చేసుకున్నారు. ఆరు గ్యారెంటీలతో రాష్ట్రమంతా ప్రచారం చేసి, ప్రజల విశ్వాసం చూరగొని తెలంగాణ ప్రజా ప్రభుత్వ రాజ్యానికి రాజయ్యారు. ఇక మరో నాయకుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. తెలంగాణ రాజకీయాలలో ఉత్తుంగ తరంగంలా దూసుకువచ్చారు. వస్తూ వస్తూనే తన రాజకీయ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకుంటూనే వచ్చారు. తొలి రాజకీయ అనుభవం, ప్రజా ప్రతినిధిగా ప్రస్తానం ఏక కాలంలో జరిగిపోయాయి. రాష్ట్రం విడిపోయిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ఆయన ఎంపిగా ఎన్నికయ్యారు. తన అనుచరులను కొంత మందిని ఎమ్మెల్యేలను చేశారు. తెలంగాణవైసిపి పార్టీకి అధ్యక్ష బాధ్యతలు మోశారు. ఖమ్మం జిల్లాలో బలమైన నాయకుడిగా తన ప్రస్తానం తొలి రోజు నుంచే మొదలు పెట్టారు. అలా ఎంపిగా ఎన్నికైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కొంత కాలానికి అప్పటి పాలకుడు కేసిఆర్ కోరిక మేరకు, వైసిసి అదినేత ఆలోచన మేరకు బిఆర్‌ఎస్‌లో చేరారు. ఇక్కడ సిఎం. రేవంత్ విషయంలోనూ, మంత్రి పొంగులేటి రాజకీయంలోనూ ఒకే విధమైన అనుభవం వుంది. ఇద్దరు నాయకులు వారి వారి అప్పటి అదినేతలను ఒప్పించి, పార్టీ మారారే గాని, ఏనాడు ఆ అదినేతలపై ఏనాడు రాజకీయ విమర్శలు చేయలేదు. అప్పటికీ ఇప్పటికీ అదే మాట నిలబడి రాజకీయాలు చేస్తున్నారు. రాజకీయ పార్టీలకు కొత్త ఒరవడి నేర్పారు. సహజంగా పార్టీలు మారగానే ఆ పార్టీల అదినేతలను తూర్పారపడుతూ రాజకీయాలు చేస్తుంటారు. కాని ఈ ఇద్దరు నేతలు అందుకు భిన్నం. వారి రాజకీయాలే వేరు. వారు వేసే అడుగులే వేరు. వారిద్దరూ వేసే ఎత్తుగడలే వేరు. ఎవరికీ అందని రాజకీయ వ్యూహాలు రచించడంలోనూ ఈ ఇద్దరిని మించిన వారు లేరు. నమ్మించి మోసం చేసిన వారిని ఈ ఇద్దరూ వదిలిపెట్టరు. శపధం చేసి మరీ వారిని ఎదుర్కొంటారు. 2014లో బిఆర్‌ఎస్‌లో ఒక్క మాటతో చేరిన పొంగులేటిని 2018 ఎన్నికల్లో అసెంబ్లీకి కేసిఆర్ అవకాశమివ్వలేదు. తర్వాత పార్లమెంటు ఎన్నికల్లోనూ అవకాశం కల్పించలేదు. అయినా ఎంతో ఓపికతో తన పార్టీకి సేవ చేశారు. కాని అడుగడుగునా ఆయనను అవమానాలకు గురి చేస్తూ వచ్చారు. ఆయన ప్రాదాన్యత తగ్గిస్తూ వచ్చారు. మొత్తానికి పొంగులేటిని రాజకీయాలకే దూరం చేయాలన్న ఆలోచన కేసిఆర్ చేశారు. కాని పొంగులేటి మంచి తనం కేసిఆర్ గుర్తించలేదు. నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి వుండే పొంగులేటిని కట్టుబానిసను చేసుకోవాలనుకున్నారు. కాని సింహంలా రాజకీయాల్లోకి వచ్చిన పొంగులేటిని బోనులో బందించాలని చూశారు. కాని కుదరలేదు. ఎక్కడున్నా సింహం, సింహంలానే వుంటుంది. అది బిఆర్‌ఎస్ గుర్తించలేదు. పొంగులేటి రాజకీయ శక్తిని తక్కువగా అంచనా వేశారు. బిఆర్‌ఎస్ నుంచి బైటకు వచ్చిన పొంగులేటిని మరింత ఇబ్బంది పెట్టాలని చూశారు. దాంతో సింహం జూలు విదిలిస్తే ఎలా వుంటుందో బిఆర్‌ఎస్‌కు చూపించారు. 2023 ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌ను ఖమ్మం నుంచి అసెంబ్లీ గేటు తాకనివ్వనని శపధం చేశారు. అటు ఖమ్మంలోనూ, మొత్తం తెలంగాణలో బిఆర్‌ఎస్‌ను మట్టికరింపించారు. ఖమ్మంలో మాత్రం బిఆర్‌ఎస్‌ను జీరో చేశారు. తెలంగాణ రాజకీయాల్లో తన ప్రస్దానాన్ని పొంగులేటి పదిలం చేసుకున్నారు. తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో సిఎం. రేవంత్‌తో కలిసి బిఆర్‌ఎస్‌ను నామరూపాలు లేకుండా చేస్తున్నారు.


"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీ కట్టా శివ సుబ్రహ్మణ్యం
8520007444

మీ కట్టా రాఘవేందర్ రావ్
9908658888, 8297779999




నిష్పాక్షికత కర్తవ్యం నిబద్ధత
21st ANNIVERSARY 2004-2025
# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక





శుక్రవారం 20-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 277 రూ॥ 6.00


## దూసుకు వస్తున్న ఏఐ... అప్రమత్తతే ముఖ్యం!

యువత భవిష్యత్తుపై ప్రపంచం ఆలోచించాల్సిన సమయం

డెస్క్, నేటిధాత్రి:
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)

12 లో



## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం
- 28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల

12 లో

## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్



- ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం
- పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు

12 లో

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది.

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా




- ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం
- అధికారంలోకి రావడం ఖాయం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ

12 లో

## దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్



- కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్
- ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు

రాయపూర్, నేటిధాత్రి:
ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ


12 లో

# మన ఆలోచనలకు అందనంతగా ఏఐ



- మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక
- భారత్‌లో ఏఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేథను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.



## డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

- కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి
- విశాఖ మీదుగా ఐఐటి ఖరగ్‌పూర్‌కు వెళ్లేవాడిని
- అదే విశాకలో ఇప్పుడు గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం
- ఏఐ సదస్సులో గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

04 లో



- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సీఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సీఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు

# ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ




న్యూఢిల్లీ, నేటిధాత్రి:
సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే



నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ

04 లో



## కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ. 139 కోట్లు

- రూసా కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం
- అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్

అమరావతి, నేటిధాత్రి:
కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ. 139 కోట్ల నిధులు మంజూరు చేశామని...

04 లో

## ఇచ్చిన హామీల మేరకు ఈసారైనా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి



హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆరు

04 లో



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ సర్కార్

04 లో

బాల్క సుమన్ అరెస్ట్‌పై మండిపాటు –క్యాతన్‌పల్లిలో దౌర్జన్యాలు ఆక్షేపణీయం : హరీష్ రావు

## తిరుమల లడ్డూ కల్తీపై వైసిపి క్షమాపణలు చెప్పాలి

- కల్తీ జరిగిందని నాటి ఛైర్మన్లు సైతం అంగీకరించారు
- మండలిని తప్పు పట్టించిన వైసిపి సభ్యులు
- మంత్రి అచ్చన్నాయుడు ఆగ్రహం



అమరావతి, నేటిధాత్రి:
వైసిపి నేతలు క్షమాపణలు చెప్పిన తరవాతనే చర్చకు ప్రభుత్వం అంగీకరిస్తుందని మంత్రి

12 లో

# జాతిపిత గాంధీతో కేసీఆర్‌కు పోలికా



- జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి
- ప్రజల సమస్యలపై ఎందుకు మాట్లాడరు..
- ఎందుకు అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తారు
- కేసీఆర్ జాతిపిత ప్రకటనపై మండిపడ్డ కడియం శ్రీహరి

జనగామ, నేటిధాత్రి:
తెలంగాణ రాజకీయాల్లో 'జాతిపిత' అనే పదం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కేసీఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు. నిజంగానే కేసీఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కేసీఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి,

04 లో

## కడియం శ్రీహరీ..నోరు అదుపులో పెట్టుకో

### కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద

హైదరాబాద్, నేటిధాత్రి:
స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద అన్నారు. కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని కడియం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కడియం శ్రీహరి తన హోదాకు మించి మాట్లాడుతున్నాడు. కడియం లాగ కేసీఆర్ ఎప్పుడూ ఆత్మగౌరవాన్ని తాకట్టు బెట్టుకొని, పదవుల కోసం పాకులాడి, బేరసారాలు చేయలేదన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, 13 సంవత్సరాలు నిరంతరం పోరాడాడని ఇదే కడియం శ్రీహరి అనలేదా అని సూటిగా ప్రశ్నించారు. ఈరోజు ఏ మొహం పెట్టుకొని ఈ వ్యాఖ్యలు చేస్తున్నాడు ఆయనకే తెలియాలన్నారు. రాజకీయ అవసరాల కోసం రంగులు మార్చిన నీ లాంటి వారు కేసీఆర్‌ను అనే అర్హతల లేదని విమర్శించారు. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే స్పష్టత లేదని ఎద్దేవా చేశారు.

## అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు



- ఏటా 2వేల కోట్లు ఆదా అయ్యేలా చర్యలు
- మైనింగ్ శాఖలో 33 శాతం ఆదాయం మెరుగు
- ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరుగుదల
- ఒక్క ఓటుతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమాలను చేపట్టాం
- వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్'
- జగన్ రాష్ట్రానికి అతి ప్రమాదకరమని ప్రచారం జరగాలి
- అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో మంత్రి పయ్యావుల కేశవ్

12 లో

అమరావతి, నేటిధాత్రి:
అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు

## అట్టడుగున ఆంధ్ర రాష్ట్ర పురోగతి

- వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు ప్రకటనలు
- రాష్ట్ర ఆదాయాలు పక్కదోవ పట్టాయి
- దోచుకో..పంచుకో..తినుకో
- ఇదే చంద్రబాబు విధానం అంటూ జగన్ విమర్శలు

04 లో



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 20-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 277 రూ॥ 6.00



21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి 21

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో “20 మైలు రాళ్ళు ” దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **“21 వ వసంతం”** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## “నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్లు

- ●రూసా కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం
- ●అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్



అమరావతి, నేటిధాత్రి:
కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్ల నిధులు మంజూరు చేశామని... దాంట్లో రూసా కింద రూ. 55 కోట్లు ఖర్చు చేశామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బెస్ట్ అప్రోచ్ తీసుకుంటున్నామని తెలిపారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆరో రోజు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాలతో సభను మొదలుపెట్టారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. కర్నూలు పార్లమెంట్ మొత్తం పక్కల ఎక్కువ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. క్లస్టర్ యూనివర్సిటీల్లో ఫోకస్ స్ట్రెక్కలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. అందుకే స్పెషలైజేషన్‌పైనా శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే అకాడమిక్ ఇయర్‌లో పెండింగ్ నిధులు మంజూరు చేస్తామని మంత్రి లోకేశ్ సభలో పేర్కొన్నారు.సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల వేతనాలను 50 శాతం పెంచే ఉద్దేశం ఉందా అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు ప్రశ్నించారు. వీరంతా చాలా తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. వారి జీతభత్యాలు పెంచాలని, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పార్థసారధి కస్తూరిబా బాలికా విద్యాలయాలపై మాట్లాడారు. కస్తూరిబా బాలికా విద్యాలయాల్లో ఆడపిల్లలకు గొప్పగా విద్యనందిస్తున్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం 79 శాతం ఉత్తీర్ణత ఉన్న స్కూళ్లు తర్వాత 90 శాతం ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని కస్తూరిబా బాలికా విద్యాలయాలను ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంత వేతనం చెల్లిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ జీతాలు ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉందని, ఈ అంశాలను కేంద్ర దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి లోకేశ్. త్వరలోనే వాటిని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. డీఎస్సీలో కర్నూలు జిల్లాకు అదనపు ఉపాధ్యాయులను శాంక్షన్ చేశామన్నారు. త్వరలోనే డీఎస్సీ జాబ్ క్యాలెండర్ కింద విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. గతంలో క్రైస్తవ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయా అని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అసెంబ్లీలో ప్రశ్న లేవనెత్తారు. గుంటూరులో క్రిస్టియన్ భవన్ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని అడిగారు ఎమ్మెల్యే. దీనిపై మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ సమాధానం ఇచ్చారు.. క్రైస్తవ ఆస్తుల విషయంలో ప్రభుత్వ జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదని అనుకుంటున్నాని... ఎందుకు ఐదేళ్ల పాటు ఆ క్రైస్తవ భవన్ పూర్తిచేయలేదని ప్రశ్నించారు. ఎందుకు ఆయన తనహయంలో నిధులు ఇవ్వలేదని అడిగారు. ఇప్పుడు కూటమి వచ్చిన కనక త్వరలోనే పెండింగ్ పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తేస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం జరుగుతున్నందున జెరుసలేం యాత్రకు ఆస్కారం లేకుండా ఉందని మంత్రి ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

# ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ


న్యూఢిల్లీ, నేటిధాత్రి:
సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాలపాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ; సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నడికూడ,నేటిధాత్రి:
నడికూడ మండల కేంద్రం లో మండల అధ్యక్షుడు లోకటి నాగేష్, గ్రామ అధ్యక్షుడు ఎండిగ నాగేష్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ కుడ్ల మలహల్ రావు,ఉప సర్పంచ్ తరిగొప్పుల సంపత్, పంచాయతీ కార్యదర్శి సాయిని బిక్షపతి,రైతు రక్షణ కమిటీ మండల అధ్యక్షుడు వాంకే రాజు,ఆరెకుల పెద్దలు పాల్గొని జయంతి వేడుకలు విజయవంతం చేశారు.


# వరంగల్ భద్రకాళి అమ్మవారికి 'కళాత్మక' చీర సమర్పణ




హన్మకొండ, నేటిధాత్రి :
చారిత్రక వరంగల్ నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి క్షేత్రం నేడు భక్తి పారవశ్యంతో పులకించింది. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రంగా, ప్రత్యేకంగా రూపొందించిన ఒక అద్భుతమైన కస్టమైజ్డ్ ఆర్ట్ డిజైన్ చీరను భక్తులు సమర్పించారు.
భక్తి మరియు కళల సమ్మేళనం నగరానికి చెందిన వేధుమ ఫాబ్రిక్ హౌస్ ఆధ్వర్యంలో ఈ చీరను రూపొందించారు. ఈ చీర ప్రత్యేకత ఏమిటంటే, దీనిపై హ్యాండ్ ఆర్ట్ రూపంలో భద్రకాళి అమ్మవారి ప్రతిరూపాన్ని అత్యంత సుందరంగా, కళాత్మకంగా తీర్చిదిద్దారు. సంప్రదాయ వస్త్ర శైలికి, ఆధునిక కళా నైపుణ్యాన్ని జోడించి తయారు చేసిన ఈ చీర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.
శాస్త్రోక్తంగా అలంకరణ ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ నూతన వస్త్రాన్ని మాతకు అలంకరించారు. అమ్మవారి రూపమే చీరపై ప్రతిబింబించేలా ఉండటం ఈ అలంకరణకు ప్రత్యేక శోభను చేకూర్చింది. ఈ అపురూప దృశ్యాన్ని చూసిన భక్తులు భక్తి భావంతో మునిగిపోయారు.
భక్తుల సేవ వేధుమ ఫాబ్రిక్ హౌస్ యజమానులు ఒరుగంటి కార్తిక్ మరియు మోర రావళి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారిపై ఉన్న అనన్య సామాన్యమైన భక్తితో, తమ వృత్తిపరమైన నైపుణ్యాన్ని జోడించి ఈ చిన్న కానుకను సమర్పించినట్లు తెలిపారు.

# ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

- ●అన్నిశాఖల సమన్వయంతో ప్రణాళికలు
- ●ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్త



అమరావతి, నేటిధాత్రి:
ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం అని ఆయన అన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక – ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పవన్ అన్నారు.

# ఇచ్చిన హామీల మేరకు ఈసారైనా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు.ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరపున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు.

# అట్టడుగున ఆంధ్ర రాష్ట్ర పురోగతి

అమరావతి, నేటిధాత్రి:
మన రాష్ట్ర పురోగతి అట్టడుగున ఉందని..కానీ వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు చంద్రబాబు చెప్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.. చంద్రబాబు ఎవరికి చెవిలో పూలు పెడుతున్నారు.. తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన రాష్ట్ర పరిస్థితులపై మాట్లాడారు. చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు పక్కదోవ పట్టాయన్నారు.. దోచుకో.. పంచుకో.. తినుకో అన్నట్లుగా టీడీపీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు.. వనరులు మొత్తం దోచేస్తున్నారన్నారు.. ఆయనకు ఒక విమానం.. దాంతో ఒక హెలికాప్టర్ ఉందని.. లోకేష్, పవన్‌కు కూడా సేమ్ అలాగే ఉన్నాయన్నారు. కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తాడు.. తర్వాత రోజు ఉదయాన్నే విజయవాడ వస్తారని విమర్శించారు. ప్రైవేట్ ఫ్లైట్‌లో కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తారు.. టీవీలో చూస్తే మ్యాచ్ కనిపించదా?.. నేను కూడా మ్యాచ్ టీవీలోనే చూశానన్నారు. అప్పులపై మళ్ళీ మళ్ళీ గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారని.. ఎన్నిసార్లు సాక్ష్యాలు, ఆధారాలు చూపినా అదే అబద్దాలు ఆడుతున్నారన్నారు.. కుక్క తోక వంకర అన్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందని తీవ్రంగా విమర్శించారు.. ప్రజలకు తెలిసిపోతుంది అని బ్జడెట్ పేపర్స్ లో అప్పుల టేబుల్ ఎత్తివేశారన్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఇక్కడ దాచిపెట్టవచ్చు కానీ ఇతర నివేదికల్లో ఏమీ చేయలేరని తెలిపారు.. ఎవరి హయాంలో ఎంత అప్పు అనేది కాగ్ విడుదల చేసిన లెక్కలు చూసినా కనిపిస్తుందని క్లియర్ గా ఉంటుందని మాజీ సీఎం జగన్ అన్నారు.. 2023–24 కు రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మొత్తం రూ. 2, 57, 509 కోట్లు.. చంద్రబాబు దిగితే నాటికి రూ. 3.90 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు.. లెక్కలు ఎంత క్లియర్‌గా ఉన్నా చంద్రబాబు మాత్రం గ్లోబెల్స్ ప్రచారం ఆపరని.. తమకు రూ. 9 లక్షల కోట్లు అప్పులు మిగిల్చి వెళ్లారని ఘోరంగా అబద్దాలు ఆడుతున్నారన్నారు? ఈ ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో చేసిన అప్పులు రూ. 3.17, 448 కోట్లు అని ఆరోపించారు.. వాస్తవాలు ఆధారాలతో కనిపిస్తున్నా బడ్జెట్ డాక్యుమెంట్స్‌తో గేమ్ ఆడుతూనే ఉంటారన్నారు..

# డి టి ఎఫ్ నూతన మండల శాఖ ఎన్నిక



## అధ్యక్షులుగా కీర్తి నాగయ్య ఎన్నిక

కేసముద్రం/ నేటిధాత్రి:
డిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ సమావేశం జడ్పిహెచ్ఎస్ స్టేషన్ కే సముద్రంలో మండల అధ్యక్షులు కీర్తి నాగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సమావేశంలో కేసముద్రం మండల నూతన శాఖను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీలో అధ్యక్షులుగా కీర్తి నాగయ్య ఉపాధ్యక్షులు ఎం యాకాంబరం మరియు కె. వీరారెడ్డి ప్రధాన కార్యదర్శిగా డి మదన్మోహన్, కార్యదర్శులుగా డి మల్లేశం మరియు ఆర్ శివరాజ్ జిల్లా కౌన్సిలర్ గా జి శ్రీనివాస్ మరియు ఎం భీముడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ డి రవీందర్. మెంబెర్ ఎస్ రవి మరియు సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఇట్టి ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి దేవేందర్ రాజు మరియు ఎన్నికల పరిశీలకులుగా ఎం భీముడు వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి నివేదికను తెప్పించుకొని సత్వరమే అమలు చేయాలని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను త్వరగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల పరిశీలకులు భీముడు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే నిలిపివేయాలి మరియు సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలి పెండింగ్ డిఏలను సత్వరమే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు కీర్తి నాగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వారి మూల వేతనం నుండి 1.5 శాతం, ని కట్ చేయకుండా ప్రభుత్వమే నిధిని ఏర్పాటు చేసి హెల్త్ కార్డులను ఇష్యూ చేయాలి. అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి బి హరికిషన్ తదితరులు హాజరయ్యారు.

# డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

# జాతిపిత గాంధీతో కేసీఆర్‌కు పోలికా



జనగామ, నేటిధాత్రి:
తెలంగాణ రాజకీయాల్లో 'జాతిపిత' అనే పదం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కేసీఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు. నిజంగానే కెసిఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కెసిఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని కడియం ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి, ఓటు వేయడానికి ఇష్టపడలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూలిపోయేలా నిర్మించడమే కాకుండా, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించారు. ఎన్నో స్కామ్‌లలో ఇరుక్కున్న నేతను జాతిపిత అని ఎలా పిలుస్తారని ఆయన నిప్పులు చెరిగారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని కడియం దుయ్యబట్టారు. వారి అహంకారం, అహంభావం వల్లే ప్రజలు వారికి దూరమయ్యారని, ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారని, ఇది ఎవరి సొత్తు కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి ప్రవర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు మరింత గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ సర్కార్

## బాల్క సుమన్ అరెస్ట్‌పై మండిపాటు –క్యాతన్‌పల్లిలో దౌర్జన్యాలు ఆక్షేపణీయం : హరీష్ రావు

ఆదిలాబాద్, నేటిధాత్రి:
ఆదిలాబాద్ సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.
మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వం ఇదేనని ఆరోపించారు. క్యాతన్‌పల్లిలో దొడ్డిదారిన అధికారం లాక్కోవడానికి మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో దళిత, గిరిజన మహిళా కౌన్సిలర్లపై కాంగ్రెస్ కార్యకర్తలు దౌర్జన్యాలకు పాల్పడటం ఆక్షేపణీయమన్నారు.
బాల్క సుమన్, రాజిరెడ్డి, అనిల్ లక్ష్మీకాంత్‌లను అక్రమంగా అరెస్ట్ చేసి 200 కిలోమీటర్ల దూరంలోని ఆదిలాబాద్ జైలుకు తరలించడం కక్షసాధింపే అని విమర్శించారు. పెద్దపల్లి, ఆసిఫాబాద్‌లో జైళ్లు ఉన్నప్పటికీ అక్కడ పెట్టకుండా దూర ప్రాంతానికి తరలించడం దుర్మార్గమన్నారు.
క్యాతన్‌పల్లిలో 22 స్థానాల్లో 14 స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుందని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సింది పోయి ఎన్నికలను అడ్డుకున్నారని అన్నారు. కోరం ఉన్నప్పటికీ కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి చైర్మన్ ఎన్నిక వాయిదా పడేలా చేశారని ఆరోపించారు.
మహిళా కౌన్సిలర్లపై దాడులు జరిగినా పోలీసులు కేసులు నమోదు చేయలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులపై మాత్రం అక్రమ కేసులు పెట్టారని అన్నారు. పోలీస్ స్టేషన్లలో అరెస్టయిన కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేసినా చర్యలు తీసుకోలేదని విమర్శించారు.
ఇబ్రహీంపట్నం, జనగామ, ఆమంగల్, క్యాతన్‌పల్లిల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేసేందుకే పోలీస్ కవాతు నిర్వహించారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ సమయంలో దళిత మహిళ చేయి పట్టుకునిబెదిరించడం దుర్మార్గమన్నారు.
బీజేపీ నాయకులు పోలీసులను దూషించినా అరెస్టులు ఉండవని, కానీ ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్––బీజేపీ మైత్రి స్పష్టంగా కనిపిస్తోందన్నారు.
రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై స్పందించాలని డిమాండ్ చేశారు. గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.
పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, కాలం మారిన తర్వాత మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజా తీర్పును కాలరాస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు వస్తాయని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ



చేవెళ్ల, నేటిధాత్రి :
నియోజకవర్గం ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ (1862/2016 రిజిస్ట్రేషన్ )చేవెళ్ల నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు టి.నర్సింలు ఆసాపు, కార్యదర్శి డి.రాజేందర్ లు గురువారం కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే కాలే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామంలో నూతన కమిటీ సభ్యులకు గొల్లపల్లి చర్చిలో పాత కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాత కమిటీ సభ్యులు నూతన కమిటీ సభ్యులు అందరూ కలిసి గౌరవంగా నూతన కమిటీని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సంఘానికి అన్నివిధాలా సహాయసహకారాలు అందించాలని, నియోజకవర్గ క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని కోరటం జరిగిందని, అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని కార్యదర్శి డి. రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం అనంతరావు జేమ్స్ ,సహాయ కార్యదర్శి జి.ప్రేమానందం కోశాధికారి వై మల్లేష్ ఇస్సాకు, సలహాదారులు,ఎన్ కృష్ణ పి. యాదయ్య, పి సంజీవ పి.అబ్రహం ఎమ్ ఎమ్ సామ్యూల్ ,ఎస్ లింగం, వి.దానియేలు,ఎస్ సంజీవరావు డి జయకర్, వై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాల్కల్ రిపోర్టర్ సిద్దన్నకు సంగారెడ్డిలో ఉత్తమ జర్నలిస్టుగా సన్మానం



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్ మండలానికి చెందిన జనం సాక్షి రిపోర్టర్ సిద్దన్న హోతిని, బుధవారం సంగారెడ్డిలో ఉత్తమ జర్నలిస్టుగా సత్కరించారు. వార్తల సేకరణలో చురుకుదనం, ప్రత్యేక కథనాలు, ముఖాముఖి, క్రైమ్, స్పాట్ న్యూస్‌లో వేగవంతమైన సమాచారం అందిస్తూ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నందుకు ఈ గౌరవం లభించింది. తెలంగాణ రాష్ట్ర జనం సాక్షి నెట్వర్క్ ఇంచార్జ్ రవితేజ, జిల్లా స్టాఫర్ మల్లేశం ఆయనను శాలువాతో సన్మానించి, అభినందించారు. పత్రికారంగంలో నిష్పక్షపాతంగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న హోతి సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. న్యాల్కల్ జర్నలిస్టుకు జిల్లా స్థాయిలో ఈ గౌరవం దక్కడం స్థానికంగా ఆనందాన్ని కలిగించింది

# సమీప విజయమా... లేక చేజారిన అవకాశం

**రామాయంపేటలో బీజేపీకి ఓట్ల జోరు -- సీట్లలో మాత్రం చేదు అనుభవం..**



**రామాయంపేట, నేటిధాత్రి:** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ఓట్ల శాతంలో గణనీయమైన పెరుగుదల సాధించినప్పటికీ, సీట్ల పరంగా ఆశించిన ఫలితం రాకపోవడం భారతీయ జనతా పార్టీ శిబిరంలో మిశ్రమ స్పందనను దారితీసింది. రాజకీయ విశ్లేషకుల మాటల్లో ఇది ఓటమి కాదని, "సమీప విజయాల పరంపర"గా చూడాల్సిన ఫలితమని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ఎక్కడ తప్పింది..........** ప్రారంభం నుంచే నియోజకవర్గ ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ హోదా, బస్ డిపో నిర్మాణం, పాలిటెక్నిక్, ఐటీఐ వంటి అభివృద్ధి అజెండాలతో ముందుకు వచ్చిన బీజేపీ, ప్రజల్లో చర్చ రేకెత్తించడంలో విజయవంతమైంది. గత ఎన్నికల్లో 4–5 శాతం వద్ద నిలిచిన ఓటు బ్యాంకును ఈసారి సుమారు 30 శాతానికి చేర్చుకోవడం చిన్న విషయం కాదు. కానీ ఆ ఓటు శాతం సీట్లుగా మారడంలో కీలక లోపం కనిపించింది. పదో, రెండో, మూడో వార్డుల్లో కేవలం 16, 25, 35 ఓట్ల తేడాతో పరాజయం ఇవే ఫలితాన్ని మలిచిన మలుపులు. ఆ మూడు సీట్లు దక్కివుంటే మున్సిపల్ పాలకవర్గంలో నిర్ణయాత్మక శక్తిగా ఎదిగే స్థితి ఏర్పడేది. కానీ చివరి నిమిషంలో మద్దతు సమీకరణాలు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి వైపు మళ్లడం బీజేపీకి గట్టి దెబ్బగా మారింది.



**వ్యూహంలో లోటా... లేక సమీకరణాల్లో మార్పా........** పార్టీ నాయకత్వం సమిష్టిగా కృషి చేసినప్పటికీ, బూత్ స్థాయిలో ప్రత్యక్ష అనుసంధానం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అభివృద్ధి అంశాలు యువత, విద్యావంతులను ఆకర్షించినా, చివర క్షణాల్లో ప్రత్యర్థుల బూత్ మేనేజ్మెంట్ అధిక్యం ఫలితాన్ని తారుమారు చేసింది. ఓటు పెరిగింది... కానీ ఓటును సీటుగా మలిచే రాజకీయ గణితం పూర్తిగా కలిసిరాలేదు. రాష్ట్ర నాయకత్వం ఫ్యాక్టర్ నియోజకవర్గ పునర్విభజన అంశంలో కేంద్ర మంత్రి +. కిషన్ రెడ్డి కమిటీ చైర్మన్‌గా ఉండటం, మెదక్ ఎంపీ వీ. రఘునందన్ రావు బీజేపీకి చెందినవారే కావడం పార్టీకి మానసిక బలాన్నిస్తోంది. "నియోజకవర్గం సాధన" అజెండాను మరింత దూకుడుగా ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం బీజేపీకి ఉంది.

**అయినా సవాలు విసిరిందే.....** కాంగ్రెస్, బీఆర్ఎస్ బలంగా ఉన్న రామాయంపేటలో బీజేపీ ప్రతి వార్డులో పోరాట పటిమ ప్రదర్శించింది. సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కలిసి పనిచేసిన తీరు గమనార్హం. ఒకే సీటుతో సరిపెట్టుకున్నప్పటికీ, ఓట్ల శాతం గణనీయంగా పెరగడం రాబోయే రోజుల్లో పార్టీకి పునాది వేస్తుందనే విశ్లేషణ వినిపిస్తోంది.



**ఇక ముందేమిటి......** నియోజకవర్గ ఏర్పాటు, రెవెన్యూ డివిజన్, బస్ డిపో నిర్మాణం --- ఈ మూడు అంశాలపై ఉద్యమరేఖ గీసుకుని ముందుకు వెళ్లాలని బీజేపీ వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. అధికార పక్షాన్ని నిలదీయడంలో, ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేయడంలో పార్టీ మరింత దూకుడు ప్రదర్శించనుంది.

**రామాయంపేట ప్రజల కల ప్రత్యేక నియోజకవర్గం......** దాన్ని ముందుగా సాధించేది ఏ పార్టీ సమాధానం రాబోయే రాజకీయ పరిణామాల్లో దాగి ఉంది. ఓట్లలో ఊపు తెచ్చుకున్న బీజేపీకి ఇది హెచ్చరికా... లేక హెచ్చరికతో కూడిన అవకాశమా రామాయంపేట రాజకీయాలు ఇప్పుడు కొత్త దశలోకి అడుగుపెట్టాయి.

# ఉపాధ్యాయురాలిగా ప్రతిభ, గానంతో మన్ననలు పొందుతున్న స్వరూపరాణి



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం బిడేకన్న గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కే. స్వరూపరాణి, బోధనలో తన ప్రతిభతో పాటు గాన మాధుర్యంతో అందరి మన్ననలు అందుకుంటున్నారు. ఇటీవల శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానంలో విడుదలైన ఆడియో, వీడియో ఆల్బంలో ఆమె పాడిన పాటలు విశేష ప్రశంసలు పొందాయి. ఈదులపల్లి గోరఖ్ నాథ్ బృందం స్వరపరిచిన పాటల ఆల్బంలో ఆమె గానానికి ఆలయ కార్యనిర్వాణాధికారి, రాజకీయ నాయకులు ఘనంగా సన్మానించారు. తన అభిమాన ఆశీర్వాదాలతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తెస్తానని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు..

# చత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకోవాలి



విగ్రహ ఆవిష్కరణలో మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి


**మేడ్చల్, నేటిధాత్రి:** యువత చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తుంకుంట మున్సిపాలిటీ మందయిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఉమా ఆంజనేయులు, రాజ్ కుమార్ యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు పాముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాలుక యాదగిరి, కృష్ణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మందాయపల్లి వాసులు, యువకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ని కలిసిన నూతన బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ లు



**జహీరాబాద్, నేటిధాత్రి:** రంజాన్ పండగ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు గారి ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్థం పట్టణంలో తగు ఏర్పాట్లు చేయాలని ,ముఖ్యంగా ప్రార్థన మందిరాల వద్ద పరిశుభ్రత,స్ట్రీట్ లైట్ లు,రోడ్లు యొక్క మరమత్తులు ,ప్రతి రోజు త్రాగు నీరు సరఫరా, పండగ రోజు ఈద్గా వద్ద భద్రత ఏర్పాట్లకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఈరోజు నూతన బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ లు మున్సిపల్ కమిషనర్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు 4వ వార్డ్ కౌన్సిలర్ స్వప్న – ప్రవీణ్ కుమార్ ,5వ వార్డ్ కౌన్సిలర్ ప్రేమలత శంకర్ రెడ్డి, 9వ వార్డ్ కౌన్సిలర్ పాండు ముదిరాజ్,11 వ వార్డ్ కౌన్సిలర్ గౌస్ఉద్దీన్ గోరి 12 వ వార్డ్ కౌన్సిలర్ తంజీమ్,20వ వార్డ్ కౌన్సిలర్ విజయ రాజు 24 వ వార్డ్ కౌన్సిలర్ పర్వీన్ జహాన్ యాకూబ్ ,31 వ వార్డ్ కౌన్సిలర్ జహీద్,32 వ వార్డ్ కౌన్సిలర్ సుజిత విశ్వేశ్వర్, 35 వ వార్డ్ కౌన్సిలర్ పర్వీన్ బేగం అబ్దుల్లా ,మైనారిటీ నాయకులు హంజా తదితరులు పాల్గొన్నారు..

# ప్రాణాలు పోయిన పట్టించుకోరా...





**ప్రతినిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా**

**పట్టించుకోని అధికారులు**

**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం మాచునూరు శివారులో గల నిమ్జ్ రోడ్డు పై ప్రతి రోజు ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటున్నా పట్టించుకోని అధికారులు అక్కడ ఎక్స్ రోడ్ ఉండడంతో స్పీడ్ బ్రేక్ లు వేయకపోవడంతో ప్రమాదాలు ప్రతిరోజు జరుగుతున్నాయి. అధికారులు చొరవ తీసుకొని మసునూరు శివారులో గల కేంద్రయ విద్యాలయం సమీపంలో స్పీడ్ బ్రేకులు నిర్మించాలని పలువురు కోరుతున్నారు. బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఝరాసంగం మండలం మాచునూర్ గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు జహీరాబాద్ కు బైక్పై వెళ్తున్న వారికి వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో యాదగిరి (55), వినోద్ (35)లకు తీవ్ర గాయాలై కాళ్లు విరిగాయి. 108 సిబ్బంది వారికి ప్రథమ చికిత్స అందించి జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఇట్టి విషయములో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ యువజన సభ్యులకు శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకి కాళీ స్థలాన్ని ఇవ్వాలని కోరిన ఛత్రపతి శివాజీ మహరాజ్ యువజన సభ్యుల కోరికమేరకు గ్రామ సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ గ్రామకంఠంలోని కొంత కాళీ స్థలాన్ని కొల్లూరు గ్రామ పంచాయతీ అధ్వర్యం లో ఇవ్వడం జరిగింది...ఈ రోజు శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా కాళీ స్థలంలో శివాజీ మహారాజ్ జెండాను ఎగురవేసి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, గ్రామ సర్పంచ్ చింతలగట్టు శివరాజ్, మాజీ వార్డు సభ్యులు ఎం విష్ణు గ్రామ పెద్దలు మంగలి మొగులయ్య, చింతలగట్టు మొగులయ్య, డప్పూరు రాములు, డప్పూరు బీరప్ప మరియు శివాజీ మహారాజ్ యువజన సంఘ అధ్యక్షులు మరియూ నాయకులు,సభ్యులు యువకులు పాల్గొని శివాజీయహరాజ్ విగ్రహానికి పూలమాల వేసి పూజ చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# శివాజీ జయంతి వేడుకల్లో గజవాడ లావణ్య సత్కారం..



**రామాయంపేట, నేటిధాత్రి:** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గురువారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్యకు నిర్వాహకులు సత్కారం నిర్వహించారు.జయంతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ నవనీతతో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా నైపుణ్యం నేటి తరానికి ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. సమాజంలో స్వాభిమానం, స్వాతంత్ర్య భావాలు పెంపొందించడంలో శివాజీ పాత్ర చిరస్మరణీయమని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గజవాడ లావణ్య మాట్లాడుతూ, శివాజీ చూపిన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పట్టణాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మున్సిపాలిటీ కృషి చేస్తోందని తెలిపారు. యువత శివాజీ ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.కార్యక్రమం ముగింపులో శివాజీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సి లర్లు గజవాడ నాగరాజు. దేవుని రంజిత్. రవి.డాకి స్వామి. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి. చింతల యాదగిరి. ఎనిశెట్టి అశోక్. రాధా కిషన్ బొందుగుల రాజు. తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్లలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



శివాజీ మహారాజ్ పరాక్రమం అందరికీ స్ఫూర్తిదాయకం: పల్లపు సురేందర్

**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** నల్లగండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ ఆధ్వర్యంలో స్వరాజ్య స్థాపకుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ.. హిందూ ధర్మ రక్షకుడిగా, అపార ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ దేశభక్తి మనందరికీ ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా యువత శివాజీ జీవితం నుంచి స్ఫూర్తి పొంది సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, ధైర్యం కలిగిన సమాజం కోసమే శివాజీ నిరంతరం శ్రమించారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగండ్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ, శోభయాత్ర




**నిజాంపేట, నేటిధాత్రి:** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో శివాజీ విగ్రహానికి భూమి పూజ , శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శివాజీ హిందూ మత స్థాపన కోసం పోరాటం చేసిన మహా యోధుడని కొనియాడారు. శివాజీ సేవలు మాటల్లో చెప్పలేనివని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్, ఉప సర్పంచ్ దేవరాజ్ యాదవ్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, వార్డ్ సభ్యులు, చత్రపతి శివాజీ సభ్యులు, గ్రామ పెద్దలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి..

**బీసీలకు రూ.20,000 కోట్ల కేటాయింపే న్యాయం..**

**మెట్టు గంగారాం డిమాండ్..**



**రామాయంపేట, నేటిధాత్రి:** వచ్చే ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ బడ్జెట్‌లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీల సంక్షేమానికి రూ.20,000 కోట్లు కేటాయించి చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా మహాత్మా జ్యోతిబా పూలే పేరుతో చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని, కాంట్రాక్టుల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, బీసీ ఉపాధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.9,200 కోట్లు, 2025-26 బడ్జెట్‌లో రూ.11,405 కోట్లు కేటాయించినప్పటికీ, వాస్తవంగా ప్రతి ఏడాది సుమారు రూ.300 కోట్లు మాత్రమే వినియోగించబడుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో సుమారు 60 శాతం జనాభా బీసీలే ఉన్నప్పటికీ, కేవలం మూడు శాతం నిధులు మాత్రమే కేటాయించడం, అందులోనూ ఒక్క శాతం కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధికి వినియోగించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రభుత్వం బీసీ సంఘాలతో చర్చించి, రానున్న బడ్జెట్‌లో కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా రూ.20,000 కోట్లు కేటాయించి, చట్టబద్ధమైన బీసీ కార్పొరేషన్ ద్వారా అమలు చేయాలని కోరారు. కేటాయించిన ప్రతి రూపాయి కూడా బీసీల అభివృద్ధికే ఖర్చు అయ్యేలా పారదర్శక వ్యవస్థ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేస్తున్నట్లు ప్రకటించి, వాస్తవ ఖర్చుల్లో వెనుకబడటం సరికాదని, ఇప్పటికైనా బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మెట్టు గంగారాం ప్రభుత్వాన్ని కోరారు.

## రాంపూర్ లో ఉచిత పశు వైద్య శిబిరం



**నిజాంపేట, నేటిధాత్రి:** నిజాంపేట మండలం రాంపూర్ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్, జిల్లా పశు వైద్య గణనభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మణికుమార్ మాట్లాడుతూ.. గర్భ కోశ వ్యాధి నివారణ వ్యాధి టీకాలు రైతులు పశువులకు వేయించాలన్నారు. 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాల మిత్ర ద్వారా కృత్రిమ గర్భాదారణ చేయించుకోవాలని రైతులకు సూచించారు. 15 రోజుల తర్వాత ఆరు నెలల వరకు నట్ట నివారణ మందులు వాడాలన్నారు.

## అగ్నిప్రమాదంలో వస్తువులు ఇల్లు దహనం





**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ కాలనీలో అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం ప్రకారం తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరా నగర్ కాలనీలో వానరాశి. శ్రీనివాస్. అనే వ్యక్తికి చెందిన ఇంటిలో అగ్ని ప్రమాదం జరిగినట్టు సమాచారం ఇంటిలోని రిఫ్రిజిరేటర్ పెల్లి అగ్గి ప్రమాదం జరిగినట్టు ఆనవాళ్లు ఉన్నాయని ఇంటి వారు తెలియజేశారు అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఇంటిలో ఎవరూ లేరని ఈ సందర్భంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఇంటిలోని వస్తువులన్నీ కాలి.పోయాయని అలాగే ఇంటిలో 90 వేల నగదు కూడా .కాలిపోయినట్లు. ఇంటి వారు తెలిపారని తెలియజేయడం జరిగిందని. ఇంటిలో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు అనుమానం ఉ ందని వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పి ఎటువంటి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు అగ్నిప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు సేకరించి తగిన దర్యాప్తు చేపడుతామని సంబంధిత అధికారులు పోలీసులు తెలియజేశారు

## రైసింగ్ సన్ పాఠశాల పై చర్యలేవి.



▶▶ బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్.

**చిట్యాల, నేటిదాత్రి:** చిట్యాల మండలం లోని చల్లగరిగే గ్రామానికి చెందిన రైజింగ్ సన్ ప్రైవేటు పాఠశాల బస్సు గత పది రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురికాగా ఇప్పటివరకు కూడా ఆ పాఠశాలపై ఎటువంటి చర్యతీసుకోకుండా కాలయాపన చేస్తు మామూళ్ల మత్తులో తేలాడుతున్న మండల విద్యాశాఖ అధికారులు మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు ఆర్టిఏ అధికారులను వెంటనేలి సస్పెండ్ చేయాలని భారతీయ జనతా పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్లి అన్నారు,ప్రమాదం జరిగి పది రోజులు గడిచినప్పటికీ ఎలాంటి విచారణ జరుపకుండా కాలయాపనలి చేస్తూ ఆ ప్రైవేటు స్కూల్ యజమాన్యాన్ని కాపాడడంలో నిమగ్నులయ్యారని పది రోజుల నుండి విచారణ జరుపుతున్నామనిలి అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నదని కేవలం ఇన్సూరెన్స్ కోసమే పాకులాడుతున్న యజమాన్యంపై చర్యలి తీసుకోకుండా ఇక్కడి విద్యాశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారని కావున మండలంలో ప్రవేట్ పాఠశాలలను తనిఖీలి చేయకుండా, స్కూల్ బస్ లకు ఫిట్నెస్ ఉన్నాయా లేవ చెక్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్న మండల విద్యాశాఖలిఅధికారిని వెంటనే సస్పెండ్ చేసి పర్మినెంట్ విద్యాశాఖ అధికారిని నియమించాలని వారు అన్నారు, విద్యార్థినీ విద్యార్థుల ప్రాణాలతో లి చెలగాటమాడుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై స్థానిక ఎమ్మెల్యేమరియు జిల్లా కలెక్టర్ స్పందించి ఇట్టి ఘటనపై విచారణ జరిపించిలిబాధ్యులైన అధికారుల పైన మరియు స్కూలు యజమాన్యం పైన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, అధికారులు విచారణ ఏది చేసినా కూడా అదిలి ముందుకు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన డిమాండ్ చేశారులి. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిమైదం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు గజనాల రవీందర్ ఓదెల శ్రీహరి కథం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి



**నిజాంపేట, నేటిధాత్రి:** గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ తెలిపారు. నిజాంపేట మండలం రాంపూర్ గ్రామంలో గురువారం పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువలో గల మురికిని తీసేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు నేపథ్యంలో.. వ్యాధులు ప్రభలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాత్రిపూట దోమలకు పొగ వెయ్యడం జరుగుతుందన్నారు.

## ఘనంగాచత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి భారతీయ జనతా పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, పూలమాలవేసిన అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ హిందూ స్వరాజ్య స్థాపన కోసం పోరాటాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప మహనీయుడని మొగలుల తలలు వంచి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని ఆయన అప్పుడు చేసినటువంటి పరిపాలన అన్ని వర్గాల వారికి సమన్వయంగా ఉంటూ మన యొక్క దేశ సంస్కృతిని కాపాడడంలో ముందుండేవారని కావున ప్రతి ఒక్క భారతీయుడు చత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు మైదం శ్రీకాంత్ మంద ల మొగిలి నల్ల శ్రీనివాస్ రెడ్డి వల్లాల ప్రవీణ్ కెంసారపు ప్రభాకర్ రాజకుమార్ గొర్రె అనిల్ వెంకటేశ్వర్లు కదం రాజు అశోక్ చారి రాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎంపీ కావ్య



**భూపాలపల్లి, నేటిధాత్రి:** రేగొండ మండలం, కొడవటంచ గ్రామంలో ఈ నెల 21వ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము పున:ప్రతిష్ఠాపన నేపథ్యంలో గురువారం ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని తెలంగాణలో రెండవ యాదాద్రిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 12.15 కోట్ల భారీ నిధులతో పునరుద్ధరణ పనులు చేపట్టిందన్నారు. ఇటీవల ఫిబ్రవరి 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అభివృద్ధి పనులను, అతిథి గృహాన్ని ప్రారంభించారని తెలిపారు. యాదాద్రి తరహాలో కొడవటంచను తీర్చిదిద్ది, గ్రామీణ పర్యాటక రంగాన్ని, ఆర్థిక ప్రగతిని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ – వరద రాజేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలి



▶▶ మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం... ▶▶ 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్.

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట విలీన గ్రామాల కార్మికులను మున్సిపాలిటీ కార్మికులుగా గుర్తించి, మున్సిపాలిటీ కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలతో పాటు చెల్లించాలని 10 వార్డ్ కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు.విలీన గ్రామాల కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 2025 ఫిబ్రవరి 6 తేదీన 8 గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నాటి నుండి నర్సంపేట మున్సిపాలిటీ విలీనమైన 8 గ్రామల కార్మికులు 36 మంది గత సంవత్సర కాలంగా నర్సంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్నారు, విలీనం చేసిన 8 గ్రామల కార్మికులకు మున్సిపాలిటీ కార్మికులకు చెల్లిస్తున్న 16,600 వేతనాన్ని చెల్లించపోవడం దారుణమని అన్నారు.గత సంవత్సరకాలంగా చేస్తున్నది మున్సిపాలిటీ పని అయినప్పటికీ మున్సిపాలిటీ కార్మికులగా గుర్తించకుండా పంచాయతీ కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలు చెల్లించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరిష్కరించాలని 36 మంది కార్మికులు అనేకసార్లు మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వివరించడం సరికాదన్నారు.కొంతమంది మున్సిపాలిటీ అధికారులు మీకు జీతాలు పెంచే ప్రయత్నం చేస్తానని కార్మికుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడడం సిగ్గుమాలిన చర్యఅని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా విలీన గ్రామాల కార్మికులను మున్సిపాలిటీ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నటువంటి కార్మికులకు 16600 జీతాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ కార్మికుల సౌకర్యాలు అమలు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులు ఎండీ యాకుబ్, నర్రా కృష్ణ,కొర్ర వీరన్న,నల్ల మహేందర్, ముత్తినేని రమేష్,పోలబోయిన శ్రీను,బొల్ల పరాశరములు,కల్వచర్ల రమణాచారి, జెట్టబోయిన మల్లయ్య కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ముగ్గు పోసిన

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



**ముత్తారం, నేటిధాత్రి:** ఐటి శాఖ మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలంజిల్లెలపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి సంప్రదాయబద్ధంగా మాజీ జడ్పీటీసీ చొప్పరి సధానందం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ముగ్గు పోయడం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఉపసర్పంచ్ జన్నె శ్రీవాణి ప్రవీణ్ గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం గ్రామ అభివృద్ధికి ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారుముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎక్స్ జడ్పీటీసీ చొప్పరి సదానందం , మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ,వాజిద్ పాషా (మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు), అల్లం కుమారస్వామి (ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు) హాజరై గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగించి నూతన పంచాయతీ భవనం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డుమెంబెర్స్ గడ్డం గట్టయ్య,చిగురు పోచయ్య, రుద్రవేణ రేవతి–శంకర్, సిద్ధ సమ్మయ్య, అనవేన తిరుమల–సాయికుమార్ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## కొడవటంచ దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



నూతన పాలక వర్గం సభ్యులు ఐక్యంగా పనిచేయాలి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు దేవాలయం నూతన చైర్మన్‌గా నాయినేని సంపత్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవాలయాలు భక్తి, ఆధ్యాత్మికతకు నిలయాలే కాకుండా సమాజానికి సాంస్కృతిక కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. నూతన పాలక వర్గం సభ్యులు ఐక్యంగా పనిచేసి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అలాగే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు,గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ ఐక్యత వేదిక ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి మున్సిపాలిటీలో హిందూ ఐక్యత వేదిక ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించిన 396వ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉ త్సవశీగురువారం ఘనంగా జరిపారుఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పిశీచారు.శివాజీ మహారాజ్ దేశభక్తి, మాట్లాడుతూ, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహావీరుడు, స్వరాజ్య స్థాపనకు పునాది వేసిన గొప్ప యోధుడు శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. చిన్న వయసులోనే స్వరాజ్య స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.మహిళలకు అత్యున్నత గౌరవం ఇచ్చిన పరిపాలకుడిగా, మత సామరస్యాన్ని కాపాడిన నాయకుడిగా, ప్రజల సంక్షేమం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన మహానుభావుడిగా శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. గెరిల్లా యుద్ధ తంత్రానికి ఆద్యుడిగా, భారత నౌకాదళ పితామహుడిగా ఆయన సేవలను గుర్తుచేశారు.సనాతన ధర్మ పరిరక్షణ కోసం కోటలను నిర్మించి శక్తి సాధనకు శ్రీశైల క్షేత్రాన్ని దర్శించిన సందర్భాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. భవానీ అమ్మవారి ఆశీర్వాదంతో ధర్మ స్థాపనకు కట్టుబడి పనిచేసిన మహానాయకుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు.యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయంతిని విజయవంతం చేశారు. ధైర్యసాహసాలు, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. వారి ఆశయాలు, త్యాగస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. సమాజ సేవా కార్యక్రమాల ద్వారా మహనీయుల జయంతులను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి



మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మూడు చింతలపల్లి పాలకవర్గం

**మేడ్చల్, నేటిధాత్రి:** ప్రజా సమస్యలను పరిష్కరిస్తూనే అన్ని రంగాల్లో అభివృద్ధిని చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ జామ్ రవి, వైస్ చైర్మన్ శశిరేఖ లతో పాటు కౌన్సిలర్లు బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా మూడు చింతలపల్లి అభివృద్ధి కోసం అన్ని విధాల తోడ్పాటు అందించాలని పాలకవర్గ సభ్యులకు కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనిత, మాజీ సర్పంచ్ ఇస్తారి, మాజీ ఎంపిటిసి నాగరాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, మురళి గౌడ్, సంజీవ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సరికాదు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు, జిల్లా కలెక్టర్ కు కౌన్సిలర్ స్రవంతి రవి కిరణ్ ఫిర్యాదు



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో తీవ్ర అవకతవకలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా సాగిన ఈ ఎన్నికను రద్దు చేసి, తిరిగి కొత్తగా ఎన్నిక నిర్వహించాలని వార్డు నంబర్ 27 కౌన్సిలర్ స్రవంతి డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం, స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు గారి ఆదేశాల మేరకు గురువారం ఆమె తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కలిసి రాతపూర్వక ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ మున్సిపాలిటీ ఎన్నికల నిబంధనలు (2020) ప్రకారం..చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో ఓటింగ్ కోసం కౌన్సిలర్ల పేర్లను ఖచ్చితంగా అక్షర క్రమంలో పిలవాలి. అక్షర క్రమం ప్రకారం తన పేరు మొదటి స్థానంలో రావాల్సి ఉండగా, రిటర్నింగ్ అధికారి నిబంధనలను పక్కనబెట్టి తమకు నచ్చిన విధంగా పేర్లను పిలిచారని స్రవంతి ఆరోపించారు.

అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల అధికారులు వ్యవహరించారని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని దుయ్యబట్టారు.తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019, సెక్షన్ 14(3), రూల్ 4 నిబంధనలను రిటర్నింగ్ అధికారి ఉల్లంఘించారని, తద్వారా ఈ ఎన్నిక ప్రక్రియ మొత్తం చట్టవిరుద్ధంగా మారిందని ఆమె తన ఫిర్యాదులో వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికైన మొహమ్మద్ యూనుస్ ఎన్నికను తక్షణమే చెల్లనిదిగా ప్రకటించాలని పారదర్శక పద్ధతిలో మళ్ళీ కొత్తగా ఎన్నిక నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. న్యాయం జరిగే వరకు, ప్రజాస్వామ్య విలువలను కాపాడే వరకు తన పోరాటం కొనసాగుతుందని, ఈ విషయంలో ఉ న్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని స్రవంతి విజ్ఞప్తి చేశారు.

# ఆరే సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



నడికూడ, నేటిధాత్రి: మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గ్రామ పెద్దలు,సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ గౌరవ అధ్యక్షులు నాగూర్ల ధర్మారావు గ్రామ అధ్యక్షుడిగా వరికెల రాజు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,ప్రధాన కార్యదర్శిగా సురావు బాబురావు, కోశాధికారిగా లోనే సతీష్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా మొకిడి రాజన్న, ఎర్రబాటి వెంకటేశ్వర్లు ఇటుకల నర్సింగరావు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా ఓరవాలా రాజేశ్వరరావు ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కానువాలా శ్యాంరావు, నాగూర్ల అభినేష్, ఇటికాల నాగరాజు,పుష్కారి విజయ్ భాస్కర్ ఎన్నికయ్యారని కిషన్ రావు,సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు హనుమకొండ జిల్లా సలహాదారు నాగూర్ల సంతోష్ రావు జిల్లా ఉపాధ్యక్షులు వరికెల కిషన్ రావు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేస్తూ,సంఘ అభివృద్ధికి కృషి చేసి గ్రామ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండి పనిచేస్తామని సభ్యులు తెలిపారు.

# తంగళ్ళపల్లి ఎరువులదుకాణంలో అకస్మికతనికి...





తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలంలో నీ ఎరువుల దుకాణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా.ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆకస్మిక అతనికి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్. యాప్ ద్వారా ప్రవేశపెట్టిన ఎరువుల బుకింగ్ ను రైతులు వినియోగించుకోవాలని. యాప్ ద్వారా ఎందరు రైతులు ఎరువులు బుకింగ్ చేసుకున్నారని ఆరా తీస్తూ యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలను .రిజిస్టర్లు.తనిఖీ చేశారు .షాపులోని. స్టాక్ వివరాలు ఈరోజు . వివరాలు ఉదయం స్టాకు వివరాలు వరిశీలించారు అలాగే గోదాములో.ప్రస్తుతం ఉన్న ఎరువుల నిల్వలను అక్కడ ఉన్న సిబ్బందితో .లెక్కింపజేసి అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన .పెర్టిలైజర్ యాప్ రైతుల డౌన్లోడ్ చేసుకోవాలని ఎరువుల బుకింగ్ చేసుకోవాలని మన అన్ని .ఫెర్టిలైజర్ షాపులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఒక సహాయకుడు ఉ ంటారని తెలియజేస్తూ. జిల్లాలోని రైతులందరూ యాప్ లోడ్ యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని వ్యవసాయ అధికారులు నిత్యం తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపులలో తనిఖీ చేయాలని సూచించారు. యాప్ డౌన్లోడ్ బుకింగ్ విషయంలో రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచిస్తూ. జిల్లాలోని ఈనెల. 1.వ. తేదీ నుండి ఈరోజు వరకు 92, 735. సంచుల యూరియా వచ్చిందని యాప్ ద్వారా జిల్లాలోని 84 వేల. 68 మంది. రైతులు ఎరువుల కోసం బుకింగ్ చేసుకున్నారని. 79 వేల 948. మంది కొనుగోలు చేయగా. ఇంకా 11694 నిలువ ఉందని. ఇంకా 740. మంది రైతులు యూరియా కోసం బుకింగ్ చేసుకొని ఇంకా తీసుకు వెళ్లలేదని వివరించారు. జిల్లాలో ఎరువుల .కొరతలేదని. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ తెలియజేశారు. ఇట్టి తనిఖీలలో. ~ాణూరా. ప్రదీప్. త తంగళ్ళపల్లి ఎమ్మార్వో. విజయ ప్రకాష్ రావు. ఫర్టిలైజర్ షాప్ వారు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పెద్దలను కలిసిన అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి







మేడ్చల్, నేటిధాత్రి: అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన కంఠం శిరీష కృష్ణారెడ్డి కాంగ్రెస్ పెద్దలను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, డిసిసి మాజీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లను కలిసి పుష్ప గుచ్ఛాలను అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శప్రాయం



ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్‌చెరువు, నేటిధాత్రి: మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ 396 వ జయంతి నిపురస్కరించుకొని.. పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలు గ్రామాలలో శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. భవిష్యత్ తరాలకు శివాజీ ఆదర్శాలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలు, పట్టణాల పరిధిలో సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాజి రెడ్డి, శివాజీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# న్యాల్కల్ లో శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనం



జహీరాబాద్, నేటిధాత్రి: సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీ మహారాజ్ కూడలి వద్ద ప్రారంభమైన బోనాల ఊరేగింపు డప్పు చప్పుళ్ల మధ్య శ్రీ రామ్ నగర్ కాలనీ భవాని అమ్మవారి ఆలయం వరకు కొనసాగింది. భవాని మాతకు పట్టు వస్త్రాలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతిలక్ష్మి – ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ అంజి, సహకార సంఘం మాజీ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, స్వప్న భాస్కర్, సతీష్ మహారాజ్, బొల్లి ఈరన్న, గౌలీ రాజు, కాశప్ప, సురేష్, గద నారాయణ, రామచందర్ పవర్, ఏక్నాథ్ పటేల్, గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శేఖపూర్ లో ఘనంగా శివాజీ 396వ జయంతి వేడుకలు


సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని శేఖపూర్ గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, యువకులు ఆటపాటలతో శోభాయాత్ర చేపట్టారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువత, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని జయంతిని విజయవంతం చేశారు.

# 396 ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా



జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్ శాంతినగర్ శ్రీశ్రీ భవాని మాత మాణిక్ స్వామి చేతుల మీదట తుల్జా భవాని తల్వార్ , ఛత్రపతి శివాజీ మహారాజ్ తుల్జా భవానీ మాత యొక్క పరమ భక్తుడు. ఆయన జీవితంలోని కీలక ఘట్టాలలో అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నట్లు అనేక చారిత్రక ఆధారాలు మరియు పురాణ కథనాలు ఉన్నాయి. కుటుంబ దేవత: తుల్జా భవానీ దేవి శివాజీ మహారాజ్ వంశమైన భోంస్లే వంశానికి ఆరాధ్య దైవం (కులదైవం). భవానీ ఖడ్గం: శివాజీ మహారాజ్ భక్తికి మెచ్చి అమ్మవారు స్వయంగా ఆయనకు ఒక దివ్య ఖడ్గాన్ని ప్రసాదించిందని భక్తుల ప్రగాఢ నమ్మకం. దీనినే 'భవానీ తల్వార్' అని పిలుస్తారు. యుద్ధాలకు ముందు: ఏదైనా ముఖ్యమైన దండయాత్రకు లేదా యుద్ధానికి వెళ్లే ముందు శివాజీ మహారాజ్ తుల్జాపూర్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారి దీవెనలు తీసుకునేవారు. ప్రతాప్‌గడ్ యుద్ధం: అఫ్జల్ ఖాన్‌తో యుద్ధానికి ముందు కూడా శివాజీ అమ్మవారి ఆశీస్సులు పొందారని, ఆమె ఆయనకు విజయాన్ని ప్రసాదిస్తానని అభయమిచ్చిందని కథనాలు ఉన్నాయి. ఆలయ అభివృద్ధి: శివాజీ మహారాజ్ తల్లి జిజాబాయి మరియు తండ్రి షాహాజీ పేర్లతో తుల్జాపూర్ ఆలయంలో ప్రవేశ ద్వారాలు కూడా ఉన్నాయి. ఈ ఆధ్యాత్మిక బంధం శివాజీ మహారాజ్‌లో ధైర్యాన్ని, ధర్మాన్ని రక్షించే సంకల్పాన్ని మరింత బలపరిచింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ఈ సాంప్రదాయం ఎక్కడో ఒకచోట కొనసాగుతుందని జహీరాబాద్ శాంతినగర్ మాణిక్ స్వామి తెలిపారు,

# రాజావారి బంగ్లా లో ఛత్రపతి శివాజీ 396 వ జయంతి వేడుకలు



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజావారి బంగ్లాలో బహుజన రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలను మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈసందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ మహారాష్ట్ర పరిపాలన మొట్టమొదటి జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పిన పరిపాలనా దక్షుడు అష్ట సూత్రాలను ప్రకటించిన 17 ఏళ్ల వయసులో మొట్టమొదటిసారి యుద్ధంచేసి బీజాపూర్ సామ్రాజ్యాన్ని సొంతం చేసుకున్న సహస వీరుడు భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి వీర శివాజీ . మను వాదాన్ని దిక్కరించిన శివాజీ మనువాద నిబంధనలను కఠినంగా అమలు లో ఉన్న ఆ కాలంలో రాజ్యాధికారాన్ని చేపట్టి తన సామ్రాజ్య చక్రవర్తి సర్వ మత సహనం తో ఉన్న చక్రవర్తి అంటరాని కులాలకు ఆయుధం లిచ్చి సైనికులుగా తీర్చిదిద్దాడు సమయస్ఫూర్తి పాలనాదక్షుడు సామాజిక రంగంలో మహోన్నతమైన గెరిల్లా పోరాట యోధుడు స్వతంత్ర రాజ్య స్థాపకుడు రైతుల పక్షపాతి రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టిన గూడచారి వ్యవస్థను ఏర్పాటు చేసుకొని స్థానిక వ్యాపార అభివృద్ధి చేసి సమ సమాజ నిర్మాణం కోసం బాటలు వేసిన భారతీయ ముద్దుబిడ్డ దళిత వర్గాలకు స్ఫూర్తిప్రదాత ఛత్రపతి శివాజీ అని అన్నారు ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజాచారి కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటినరసింహ శర్మ గాయకుడు చింతకుంట కురుమయ్య, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు. బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకుడు కావలి బాలస్వామి నాయుడు విశ్రాంత ఇంజనీర్ శ్రీనివాసులు శెట్టి యుటిఎఫ్ నాయకుడు వెంకటేష్ పి ఆర్ టి యు నాయకుడు వేటూరి రంగన్న ధర్మ టీచర్స్ యూనియన్ నాయకుడు కురుమూర్తి,డిటిఎఫ్ నాయకుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# చుక్క సత్యం నివాళులర్పించిన ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి మున్సిపల్ 1 వ వార్డు కౌన్సిలర్ చుక్క జయశ్రీ రాజు మామ కామ్రేడ్ సత్యం దశదినకర్మ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మున్సిపల్ చైర్మన్ మీడిదొడ్డి మాధవి రమేష్ దివంగత చుక్క సత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ బ్రహ్మం చారి పుట్టపాకుల మహేష్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండోఅధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో కాడేద్దు మృతి



## రైతుకు రూ. 80 వేల రూపాయల నష్టం ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి

మొగులపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన మంద రాజేందర్ అనే రైతు కాడేద్దు విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. బాధిత రైతు, గ్రామస్తుల కథనం ప్రకారం మంద రాజేందర్ అనే రైతు తన కాడేద్దును ఎడ్ల కొట్టంలో కట్టివేశాడు. దీంతో గురువారం ఉదయం సుమారుగా 5 గంటల సమయంలో తన కొట్టంలో అమర్చిన ఫ్యాన్ విద్యుత్ వైర్లు తెగిపోవడంతో..ఆ వైర్లు కాడేద్దుకు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే ఆకాడేద్దు మృతి చెందినట్లు వారు తెలిపారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన కాడేద్దుతో ఆ రైతుకు రూ. 80 వేల రూపాయల నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆ రైతును ఆదుకునేలా కృషి చేయాలని గ్రామ సర్పంచ్ మంద సుధాకర్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాడేద్దు మృతి చెందగా పశు వైద్యాధికారి డాక్టర్ గుత్తికొండ రాకేష్ శర్మ సంఘటన స్థలానికి చేరుకొని, కాడేద్దు మృతి చెందిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# బాలాజీ మహిళా కళాశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఘన సన్మానం



ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రామానంద్ దంపతులకు అపూర్వ సత్కారం చేశారు. బాలాజీ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలు,రంజాన్ మాస ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నర్సంపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శ్రీ లక్ష్మీ రామానంద్,కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్,కౌన్సిలర్ మాదాసి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవన గమనాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజహితం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. శివాజీ మహారాజ్ తన పాలనలో మహిళలకు గౌరవం, మర్యాదలు కల్పించారని పేర్కొన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శ్రీ లక్ష్మీ రామానంద్ పట్టణాన్ని అభివృద్ధిమార్గంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీ రామానంద్ విద్యార్థులకు రంజాన్ మాస ప్రారంభం, ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత లక్ష్య సాధన ద్వారానే కుటుంబం, సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ విద్యార్థినులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ,బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మోర్తాల రామరాజు, బిట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి గౌడ్,అధ్యాపకులు బోనగిరి ప్రవీణ్, రాజకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ ఆదర్శంతో యువత ముందుకు సాగాలి




బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ముత్తారం, నేటిధాత్రి: ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. ఛత్రపతి శివాజీ 396 జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో భజరంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 33 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పెద్దలు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సభ్యులు కోటగిరి అంజి ప్రసాద్,అనంతుల రజనీకాంత్,ఉప్పుల అనిల్ తేజ,యువత శ్రీకాంత్,దేవేందర్,శ్రీధర్,హరీష్ రావు,అలువోజు రాకేష్,కృష్ణ, ఉమాశంకర్,వినయ్,సాయికిరణ్,శ్యామ్,నాగరాజు,పవన్,వార్డు మెంబర్లు రామ స్వామి,కుక్కల చందు,మేదర్ శేఖర్ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్లోళ్ల మాధవి రెడ్డి అభ్యర్థిత్వం రద్దుకు కాంగ్రెస్ ఫిర్యాదు

## పట్లోళ్ల మాధవి రెడ్డి అభ్యర్థిత్వం రద్దుకై చర్యలకు ఉపక్రమించిన కాంగ్రెస్ పార్టీ..



పఠాన్‌చెరువు,నేటిధాత్రి: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఇస్నాపూర్ మున్సిపాలిటీ 8 వ వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి రెడ్డిపై విప్ ధిక్కరణ చర్యలు తీసుకోవాలని, ఆమె అభర్ధిత్వం రద్దు చేయాలని ఎన్నికల అధికారికి లిఖితపూర్వకంగా కంప్లైంట్ ఇచ్చినట్టు పత్రిక ప్రకటన విడుదల చేసిన సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి..

# వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో వ్యవసాయ యాంత్రీకరణ, భూసార పరీక్షలు, జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్, రైతు నేస్తం, డిజిటల్ వ్యవసాయ మిషన్, కేంద్ర ప్రభుత్వ పథకాలకు రైతుల నమోదు, సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్, పిఎం కిసాన్, ఎరువుల విక్రయాలపై యాప్ పై అవగహన, రైతు బీమా తదితర వ్యవసాయ అంశాలపై గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి నూరు శాతం అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్న, చిట్టచివరి రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి దూరం కాకుండా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా కార్మిక వ్యయాలు తగ్గించి దిగుబడులు పెంచే విధంగా రైతులను ప్రోత్సహించాలని, భూసార పరీక్షల ద్వారా సరైన ఎరువుల వినియోగంపై రైతులకు అవగహన కల్పించాలని తెలిపారు. జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్ కింద పంటల ఉత్పాదకత పెంపు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. డిజిటల్ వ్యవసాయ మిషన్, పిఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలలో అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తిచేయాలని, నమోదు చేసుకున్న రైతులకు రైతు బీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. రైతు నమోదు చాలా తక్కువగా ఉందని వారంలో పూర్తి చేయాలని స్పష్టంచేశారు. సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్ కింద రసాయన రహిత సాగుకు రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. యూరియా కొరకు రైతులు యాప్ ద్వారా నమోదుకు రైతు వేడుకల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎరువుల నాణ్యత నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వ్యవసాయ రంగం జిల్లా ఆర్థికాభివృద్ధికి కీలకమని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పాల్, రమేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీకాంత్ కు ఘనంగా అంతక్రియలు.

▶▶దారి పొడవునా శ్రీకాంత్ చిత్రపటానికి పాలాభిషేకం.... ▶▶గణపురంలో మిన్నంటిన రోదనలు.... ▶▶కదిలి వచ్చిన శ్రీకాంత్ స్నేహితులు...




**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెబ్బ శ్రీకాంత్ అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురెదురు బైకులు గుద్దుకోవడంతో రెబ్బ. శ్రీకాంత్ (26) మహాముత్తర నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గాదే. మహేష్ లు మృతిచెందారు. గురువారం ఉదయం భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రిలో శవాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం శ్రీకాంత్ మృతదేహాన్ని బంధువులకు అప్పగించగా స్వగ్రామానికి తీసుకువచ్చారు. గణపురం గ్రామ అంగడి ప్రాంతం నుండి పెద్ద ఎత్తున శ్రీకాంత్ శవాన్ని ఊరేగింపు చేసుకుంటూ తమ ఇంటికి తీసుకువచ్చి అనంతరం అంత్యక్రియలకు తరలించారు. మధ్యాహ్నం స్నేహితులు బంధువుల పెద్ద ఎత్తున పాల్గొని అంత్యక్రియల వద్దకు తీసుకెళ్లారు ఈ సందర్భంగా డీజే పాటలతో డప్పు సప్పుళ్లతో శ్రీకాంత్ కు కడసారి నివాళులు అర్పించారు అలాగే శ్రీకాంత్ చిత్రపటానికి పెద్ద ఎత్తున పాలాభిషేకం చేసుకుంటూ ఆయన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పెళ్లీడుకొచ్చిన శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు ప్రసాద్, నాగమణిలు కన్నీరు అవుతూ మాకు ఎవరు దిక్కు అంటూ ఏడుస్తుండడంతో అందరిని కలిసివేసింది. శ్రీకాంత్ మృతి వార్త విన్న తన స్నేహితులు బుధవారం రాత్రి నుండి శవం వద్ద ఉండి ఇంటికి తరలించిన తనంతరం భారీ ఏర్పాట్లు నిర్వహించారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెబ్బ శ్రీకాంత్ మృతిని తట్టుకోలేక గణపురం మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ కన్నీరు పెట్టారు. బుధవారం సాయంత్రం 8 గంటలకు శ్రీకాంత్ ప్రమాద వార్త వినడంతో వెంటనే వంద పడకల ఆసుపత్రికి వెళ్లి రాత్రి నుండి శ్రీకాంత్ పోస్టుమార్టం పంచనామా కార్యక్రమాన్ని దగ్గర ఉండి చేపించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతక్రియలలో ముఖ్య భూమిక పోషించుకుంటూ, శ్రీకాంత్ లేకపోయినా నేనున్నానంటూ తల్లిదండ్రులు ప్రసాద్ నాగమణిలకు అభయమిచ్చి ఓదార్చరు. అదేవిధంగా శ్రీకాంత్ శవాన్ని పాడే మోసు కుంటు శివశంకర్ గౌడ్ కన్నీరు పెట్టడంతో అక్కడున్న వారంతా కన్నీరు పెడుతూ దుఃఖసాగరంలో మునిగిపోయారు. శ్రీకాంత్ అంతక్రియలో గణపురం మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు స్నేహితులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో గణపురం వాసి రెబ్బవిషాద ఛాయలు అల్బుకున్నాయి. పెళ్లీడుకొచ్చిన శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో ఒక్కసారిగా మృతి చెందడంతో గణపురం మండలమంతా దుఃఖసాగరంలో మునిగిపోయారు. అంతేకాక శ్రీకాంత్ మృతి సందర్భంగా గురువారం ఘనపురం మండల కేంద్రంలోని వ్యాపారులందరూ వ్యాపార సముదాయాలను మూసివేసి అంతక్రియలో పాల్గొన్నారు.

# న్యాల్కల్ మండలంలో ఎక్సైజ్ శాఖ ఎక్కడ..

▶▶సిండికేట్లుగా ఏర్పడి ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని షాపుల యజమాన్యాలు
▶▶అధికారులు షాపు యజమాన్యం కుమ్మకుతో మద్యం ప్రియుల జేబులకు చిల్లు
▶▶ఆప్కారి శాఖ ఆలసత్వాన్ని సొమ్ము చేసుకుంటున్న వైన్ షాపుల యాజమాన్యాలు
▶▶ప్రభుత్వం నిర్ణయించిన ధరలను తుంగలోకి తొక్కిన మద్యం సిండికేట్
▶▶అధికమద్యం ధరలను అధికారులు నిలువరించడంలో సఫలమయ్యేనా?
▶▶గత యజమాన్యం ఒంటెద్దు పోకడలను పట్టించుకోని అధికారులు
▶▶చీకుర్తి హుస్సేన్ నగర్ లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు





**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గం కేంద్రమైన ప్రభుత్వ శాఖాలలో ఏదైనా శాఖ ముందుంది అనడంలో ఎక్సైజ్ శాఖ ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న బె ఖాతరు చేయకుండా తమ ఇష్ట రాజ్యాంగ నేను పట్టిన కుందేలుకి మూడే కళ్ళు అన్నట్టుగా బెల్ట్ షాపులో యజమాన్యం ముందడుగు వేస్తూ లిక్కర్ సిండికేట్ మేము చెప్పిందే వేదం, అప్కారి శాఖ అడుగులకు మడుగులోత్తే శాఖ ఏదైనా అంటేనే ప్రహాసనమని, ఏ శాఖలో నైనా ఉందంటే అది ఆప్కారి శాఖనే అని అనుకోవచ్చు అధికారులు ఆడిందే ఆట పడిందే పాట పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం ఆదేశాలకు అనుసరంగా ఎక్సైజ్ శాఖ ప్రభుత్వ ఆదేశాలతో వారికి పట్టింపు ఉండదు, , అధికారులకు ప్రభుత్వం నిర్ణయించే ధరల పట్టిక ప్రకారం మద్యం అమ్మిన ఉండదు, వారి అక్రమ ధరల అధికారుల ఉండదు. అస్సలే లిక్కర్ వాసులు పై నిఘా. యాజమాన్యం ఒక సమయణుగుణంగా సిండికేట్ గా ఏర్పడి ఆప్కారి శాఖ చేస్తున్నారు. గత రెండేళ్ల క్రితం టెండర్. యజమాన్యాల తిరుందని. విశ్లేషకులు విమర్శిస్తున్నారు జహీదాబాద్ నారాయణఖేడ్ అప్పారి శాఖ అధికారులకు చెల్లించాల్సిన అమ్యామ్యాలు చెల్లించడంతో ప్రభుత్వాలతో అసలే సంబంధమే వారికి షాపుల మీద అసలే నిఘా ఉండదు, ప్రభుత్వ నిర్ణయాలను బేఖాతరు ఉండదని విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేయడంలో అన్ని శాఖల కంటే ఏదైనా ఉ ందంటే ఎక్స్ఛేంజ్ శాఖ ఉందని నియోజకవర్గ ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి లాటరీ పద్ధతిలో షాపులను దక్కించుకున్న యజమానులు ఇష్ట రాజ్యాంగ ప్రభుత్వ టరీఫ్ లకు భిన్నంగా ధరలు వసూలు చేసిన. అధికారులు పట్టించుకున్న పాపాన లేదు, ఇటీవల ప్రభుత్వం టెండరు పిలిచి షాపులను కేటాయించి ల్యాటరీ పద్ధతిలో నూతన యజమానులకు షాపులను కేటాయించి వారికి షాపులను అలట్ చేయగా ఇప్పటికైనా నూతన యాజమాన్యం మీద నిఘా పెంచి ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలను తీసుకోవాలని మద్యం ప్రియులను విముక్తి కల్పించాలని అధిక ధరల వసూలు బాధల నుంచి విముక్తి పరచాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆప్కారి శాఖ సర్కిల్ అధికారులు కళ్ళు తెర్చి మద్యం సిండికేట్ మీద చర్యలను తీసుకోని ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తారా. ఇది సర్వసాధారణం అని పెడచెవిన పెడతారో. వేచి చూడాల్సి ఉంది

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీకాంత్ కు ఘనంగా అంతక్రియలు.

▶▶దారి పొడవునా శ్రీకాంత్ చిత్రపటానికి పాలాభిషేకం. ▶▶గణపురంలో మిన్నంటిన రోదనలు. ▶▶కదిలి వచ్చిన శ్రీకాంత్ స్నేహితులు.



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెబ్బ శ్రీకాంత్ అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురెదురు బైకులు గుద్దుకోవడంతో రెబ్బ. శ్రీకాంత్ (26) మహాముత్తర నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గాదే. మహేష్ లు మృతిచెందారు. గురువారం ఉదయం భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రిలో శవాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం శ్రీకాంత్ మృతదేహాన్ని బంధువులకు అప్పగించగా స్వగ్రామానికి తీసుకువచ్చారు. గణపురం గ్రామ అంగడి ప్రాంతం నుండి పెద్ద ఎత్తున శ్రీకాంత్ శవాన్ని ఊరేగింపు చేసుకుంటూ తమ ఇంటికి తీసుకువచ్చి అనంతరం అంత్యక్రియలకు తరలించారు. మధ్యాహ్నం స్నేహితులు బంధువుల పెద్ద ఎత్తున పాల్గొని అంత్యక్రియల వద్దకు తీసుకెళ్లారు ఈ సందర్భంగా డీజే పాటలతో డప్పు సప్పుళ్లతో శ్రీకాంత్ కు కడసారి నివాళులు అర్పించారు అలాగే శ్రీకాంత్ చిత్రపటానికి పెద్ద ఎత్తున పాలాభిషేకం చేసుకుంటూ ఆయన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పెళ్లీడుకొచ్చిన శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు ప్రసాద్, నాగమణిలు కన్నీరు అవుతూ మాకు ఎవరు దిక్కు అంటూ ఏడుస్తుండడంతో అందరిని కలిసివేసింది. శ్రీకాంత్ మృతి వార్త విన్న తన స్నేహితులు బుధవారం రాత్రి నుండి శవం వద్ద ఉండి ఇంటికి తరలించిన తనంతరం భారీ ఏర్పాట్లు నిర్వహించారురోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెబ్బ శ్రీకాంత్ మృతిని తట్టుకోలేక గణపురం మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ కన్నీరు పెట్టారు. బుధవారం సాయంత్రం 8 గంటలకు శ్రీకాంత్ ప్రమాద వార్త వినడంతో వెంటనే వంద పడకల ఆసుపత్రికి వెళ్లి రాత్రి నుండి శ్రీకాంత్ పోస్టుమార్టం పంచనామా కార్యక్రమాన్ని దగ్గర ఉండి చేపించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతక్రియలలో ముఖ్య భూమిక పోషించుకుంటూ, శ్రీకాంత్ లేకపోయినా నేనున్నానంటూ తల్లిదండ్రులు ప్రసాద్ నాగమణిలకు అభయమిచ్చి ఓదార్చరు. అదేవిధంగా శ్రీకాంత్ శవాన్ని పాడే మోసు కుంటు శివశంకర్ గౌడ్ కన్నీరు పెట్టడంతో అక్కడున్న వారంతా కన్నీరు పెడుతూ దుఃఖసాగరంలో మునిగిపోయారు. శ్రీకాంత్ అంతక్రియలో గణపురం మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు స్నేహితులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో గణపురం వాసి రెబ్బవిషాద ఛాయలు అల్బుకున్నాయి. పెళ్లీడుకొచ్చిన శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో ఒక్కసారిగా మృతి చెందడంతో గణపురం మండలమంతా దుఃఖసాగరంలో మునిగిపోయారు. అంతేకాక శ్రీకాంత్ మృతి సందర్భంగా గురువారం ఘనపురం మండల కేంద్రంలోని వ్యాపారులందరూ వ్యాపార సముదాయాలను మూసివేసి అంతక్రియలో పాల్గొన్నారు.


# పులి తిరుగుతున్నట్టు ఆనవాలు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం పలు గ్రామాలలో పులి .సంచరిస్తున్నట్టు అనుమానాలు వ్యక్తం చేస్తూ భయాందోళనలకు గురవుతున్న గ్రామాల ప్రజలు. తంగళ్ళపల్లి .మండలం గోపాల్రావుపల్లి. చింతల్టనా. గ్రామాలలో పులి సంచరిస్తున్నట్లు. పులి కాలు. గుర్తులు. కనబడడం. తో. భయాందోళనకు గురవుతున్న ప్రజలు పులి అడుగులు ఉన్నట్లు సమాచారం. పులి జాడ కోసం సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు అధికారుల. పులి సంచారంతో. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని. ప్రజలు రైతులు .గొర్రెలకాపాల దారులు. అప్రమత్తంగా ఉండాలని. ఏదైనా అనుమానం వచ్చినట్లయితే రైతులు గాని ప్రజలు గాని వెంటనే శాఖ అధికారులకు సమాచారం. అందించవలసిందిగా. ఫారెస్ట్ అధికారులు గ్రామాల ప్రజలకు సూచించారు. పులి జాడ కోసం .అధికారులు అన్వేషణతో. పాటు అప్రమత్తంగా ఉంటూ. ప్రజలకు పలు సూచనలు చేస్తూ అక్రమంగా ఉ ండాలని. సంబంధిత అధికారులు అటవీశాఖ అధికారులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తెలియజేశారు

# అమీన్‌పూర్ డీజీఎం చంద్రశేఖర్ బదిలీ

## మూసాపేట సర్కిల్‌కు నియామకం



**పఠాన్‌చెరువు, నేటిధాత్రి:** అమీన్‌పూర్ హెచ్‌ఎండబ్ల్యూఎస్ (జలమండలి) సర్కిల్ డివిజనల్ జనరల్ మేనేజర్‌గా సేవలందించిన జి. చంద్రశేఖర్ బదిలీ అయ్యారు. ఆయనను కూకట్‌పల్లి జోన్‌లోని మూసాపేట సర్కిల్ డీజీఎంగా నియమిస్తూ ఉ న్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా అమీన్‌పూర్ డీజీఎంగా బాధ్యతలు నిర్వహించిన చంద్రశేఖర్, ఈ ప్రాంత ప్రజల నీటి కష్టాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచినీటి సరఫరాలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయన నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. తన బదిలీ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ నాలుగేళ్ల కాలంలో అమీన్‌పూర్ ప్రజలకు సేవ చేయడం సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. అమీన్‌పూర్ ప్రాంత ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా నా శక్తివంచన లేకుండా పనిచేశాను. నా విధి నిర్వహణలో నాకు పూర్తిస్థాయిలో సహకరించిన ఈ ప్రాంత ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, తోటి సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. చంద్రశేఖర్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు వీడ్కోలు పలికారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



**కొడిమ్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను స్థానిక శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామా సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి శివాజీ పతక ఆవిష్కరణ చేసి హిందు సమాజ శ్రేయస్సుకోసం అయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, మల్యాల మార్కెట్ కమిటీ ఉ పాధ్యక్షుడు కొండూరి రాజేష్, శివాజీ యూత్ గౌరవ అధ్యక్షులు ఏనుగు నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు నర్సింగరావు, చిలువేరి శ్రీనివాస్, శివాజీ యూత్ నాయకులు నిజాం నవీన్, రాజిరెడ్డి, అభిషేక్ రెడ్డి, రాజు లలిత్, నాయజామల్వూరి రాజేందర్, గుర్రం ప్రవీణ్, నార్ల సాయి, మంద శ్రీను, రంజిత్, నగేష్, నిఖిల్, సన్నీ, ప్రజలు పాల్గొన్నారు.

# భద్రాచల రామయ్యకు భక్తితో గోటి తలంబ్రాల కార్యక్రమం



**ఆకుల సుభాష్ ముదిరాజ్**

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో గోటి తాళంబ్రాల కార్యక్రమం శ్రీ రామదాసు సేవ సమితి ఆధ్వర్యంలో మొదలు పెట్టి నేటికీ పదకొండు రోజులు అవుతుంది అని జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.. గత కొన్ని సంవత్సరాలనుండి భద్రాచలం సీతారాముల కల్యాణనికి గోటి తాళంబ్రాలు సేవ సమితి ఆధ్వర్యంలో పంపించడం జరుగుతుందని ఈ సంవత్సరం మన జిల్లతో పాటు హన్మకొండ జిల్లా మరియు ములుగు జిల్లాల నుండి కూడా ఈ సేవ సమితి నుండి ఈ సారి భారీగా గోటి తాళంబ్రాల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు ప్రతి రోజు భక్తి శ్రద్దలతో అందరు ఒక్కచోట చేరి సమిష్టిగా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం శ్రీ రామదాసు సేవ సమితి మరియు శ్రీ రామదాసు భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈనాటి కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆరెందాల లలిత శంకరయ్య సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్ ఉపాధ్యక్షులు పనికెలా శివకృష్ణ భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్ ఉపాధ్యక్షులు దూలం శంకర్ మహిళా సేవ సమితి అధ్యక్షులు పనికేలా వసంత ఉ పాధ్యక్షులు జీడీ స్వర్ణలత సమితి సభ్యులు గందే శ్రీనివాస్ సింగం రాజవిరు పాలకుర్తి సాంబయ్య రౌతు ఓదెలు గందే పద్మ తిప్పని వినోద తదితరులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చత్రపతి వీరత్వం నేటి యువతకు ఆదర్శం.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 396జయంతి వేడుకలు మాజీ సర్పంచ్ మోటే ధర్మారావు.



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మోటే శ్రీధర్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా బస్టాండ్ ఆవరణంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటె ధర్మారావు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షకుడిగా అపార ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ దేశభక్తి మన అందరికీ ఆదర్శమని కొనియాడారు ఆయనే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యంగా యువత శివాజీ జీవితం నుంచి స్ఫూర్తి పొంది సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు క్రమశిక్షణ ధైర్యం కలిగిన సమాజం కోసం శివాజీ నిరంతరం శ్రమించారని ఆయన గుర్తు చేశారు అవలంబించిన ధర్మ నీరతి సర్వమత సమాన భావన ఆయన చూపిన బాట తరతరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండలం మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి ప్రధాన కార్యదర్శులు సహాయ కార్యదర్శులు ఉపాధ్యక్షులు అరె కుల సంఘ నాయకులు పాల్గొన్నారు

# బిజినపల్లి మండల కేంద్రంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు







**నాగర్‌కర్నూలు, నేటిధాత్రి:** బిజినపల్లి మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు హాజరయ్యారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజు గారు సమాజ సేవకు అంకితభావంతో పనిచేసిన మహానుభావులని కొనియాడారు వారి బోధనలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు
సమాజంలో ఐక్యత సేవా భావం పెంపొందించుకోవాలని యువత సేవాలాల్ మహారాజ్
ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు స్థానిక ప్రజా ప్రతినిధులు బంజారా సంఘం సభ్యులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# సమగ్ర భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య**



**తాండూర్, నేటిధాత్రి:** హొసమగ్ర భూ సర్వే పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని తాండూరు మండలం రాంపూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న సమగ్ర భూ సర్వే ప్రక్రియను రెవెన్యూ,సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి సర్వే ప్రక్రియ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు సహకరించాలని తెలిపారు.సర్వే పనులను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని,ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి,మండల తహసిల్దార్, గ్రామ సర్పంచ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు హాజరయ్యారు ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వాదం ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గతంలో నిధులు మంజూరు చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు ఈ పూజా కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కోటగుళ్లలో డాక్టర్ నవీన్ కుమార్ దంపతుల పూజలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో గురువారం జగిత్యాల జిల్లా మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల గోమాతలకు పండ్లను అందజేసి గోశాలలో పనిచేస్తున్న గణేష్ కు రూ.24 వేల వేతనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**టి పి సి సి ఓ బి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్**



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి కేసముద్రం విలేజ్ లో ఇటీవల అకాల మరణం చెందిన 40సం యువకుల కొలిపాక నాగరాజు మరియు బుల్లోజు ప్రార్థన చారి ఇరు కుటుంబాల కు 75 కేజీల బియ్యం టి పి సి సి ఓ బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కేసముద్రం విలేజ్ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్ మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్ మాజీ వార్డ్ మెంబర్ మేకల లచ్చమ్మ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సోస కండ్ల సుభాష్ రెడ్డి మాజీ వార్డు మెంబర్ గుండు లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండాల లక్ష్మణ్ గుబ వెంకన్న కొలిపాక శ్రీను పాల్గొని వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ మృతుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించారు.



# స్వరాజ్య నినాదాలతో మార్మోగిన వేడుకలు

**ఆకట్టుకున్న శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు**



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలోని ఆర్యనగర్‌లో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు శివాజీ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. స్వరాజ్య నినాదాలతో ప్రాంతం మార్మోగింది. పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక సభలు ఏర్పాటు చేసి శివాజీ జీవిత చరిత్ర, స్వరాజ్య స్థాపనలో ఆయన పాత్రపై ప్రసంగాలు నిర్వహించారు. యువతకు ధైర్యసాహసాలు, స్ఫూర్తిదాయక జీవితం, సమర్థ నాయకత్వ లక్షణాలను వివరించారు. పలు సామాజిక సంస్థలు రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాయి. శివాజీ చిన్న వయసులోనే స్వరాజ్య స్థాపనకు ప్రతిజ్ఞ చేసి, మొఘల్ మరియు ఆదిల్‌షాహీ సామ్రాజ్యాలను ధైర్యంగా ఎదుర్కొన్న మహానేతగా చరిత్రలో నిలిచారు. గెరిల్లా యుద్ధతంత్రంతో శత్రుసేనలను ఓడించి, పరిమిత వనరులతో విశిష్ట విజయాలు సాధించారు. తీరప్రాంత రక్షణకు నౌకాదళాన్ని ఏర్పాటు చేసి భారత నౌకాదళ పితామహుడిగా ఖ్యాతి పొందారు.నాయకులు తమ సందేశాల్లో శివాజీ ఆశయాలను యువత ఆచరించాలని, స్వాభిమానంతో దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యం, నైతిక విలువలు, సమర్థ నాయకత్వం వంటి లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని సూచించారు.జయంతి సందర్భంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసి, శాంతియుతంగా వేడుకలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# జిల్లాలో వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లాలో జరుగనున్న ఇంటర్మీడియట్, 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతోహొవార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది,ఒకేషనల్ 888 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది,ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని,ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు,ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు, ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు,మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.9 వేల 703 మంది రెగ్యులర్,45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు.పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని,పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని,పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని,ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని,ప్రశ్నా,జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు.ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లుగా అవాస్తవాలను ప్రచారం చేసినట్లయితే సంబంధిత వారిపైహొహొచట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు సులభంగా జీర్ణమయ్యే ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పరీక్షల సమయంలో వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థినీ,విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించాలని, జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతులు ప్రధానం

**అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో విద్య,భగవద్గీత శ్లోకాలపై పోటీ పరీక్షల నిర్వహణ**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పద్మశాలి కళ్యాణ భవనం లో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో విలువలతో కూడిన విద్య మరియు భగవద్గీత శ్లోకాలపై పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి నాగేంద్ర చారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ముఖ్య అతిథులు అమూల్యమైన సందేశాన్ని అందించగా లి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ...కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి బోధించిన భగవద్గీత మనిషి ఎదుర్కొనే ప్రతి సమస్యకు సంఘర్షణకు పరిష్కారం చూపిస్తుంది ఇది అత్యుత్తమమైన శక్తివంతమైన ఒక మత గ్రంథం గానే కాకుండా నిత్య జీవితానికి మానసిక ప్రశాంతతకు అద్భుతమైన ఒక మార్గదర్శిని..దీన్ని చదవాల్సిన అవసరం దీనిలోని సారాంశం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరికి ముఖ్యంగా నేటి అధునాతన మానవ బిజీ జీవితంలో ఎంతైనా ఉందని అన్నారు..నేడు ఇస్కాన్ సిరిసిల్ల ఇంచార్జ్ ప్రాణనాథ అత్యుత దాస్ ఇస్కాన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల యొక్క సారాంశం మరియు విలువలతో కూడిన విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేసేలా విద్యార్థులకు బోధించి వాటిపై మళ్లీ పరీక్షలు నిర్వహించి అందులో ఉత్తమ విద్యార్థుల ను ఎంపిక చేసి వారికి బహుమతులు ఇస్తూ ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్న ప్రతి ఒక ప్రత్యేక బహుమతిని అందించి ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరిలో విలువలను పెంపొందించేలా ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ముందుగా ఇస్కాన్ సంస్థవారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు..నేటి సమాజంలో కేవలం విద్యార్థులపై ఒత్తిడిని పెంపొందించేలా వారు చదువుకునే అంశంపై విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించేలా విద్యా బోధన జరుగుతుంది కానీ ఆ విషయంలో విలువలతో కూడిన విద్యాబోధన అన్ని చోట్ల జరగడం లేదు చాలామంది మార్కుల కోసమే పరిగెడుతున్నారు..ఎన్ని మార్కులు సంపాదించిన ఇంత పెద్ద ఉద్యోగాలు చేసిన విలువలు లేనప్పుడు ఆ విద్య కూడ సరైన గమ్యాన్ని చేరుకోలేదు. ప్రభుత్వాలు కూడ విద్యా వ్యవస్థలో మానవీయ విలువలను పెంపొందించేలా సమ సమాజ నిర్మాణం జరిగేలా ఒక ప్రత్యేక సబ్జెక్టును బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ వారు చెప్పే శ్లోకాలను ఆసక్తిగా విన్నారు..అనంతరం విజేతలకు బహుమతులు మరియు పోటీదారులకు ప్రోత్సాహకాలను కూడా అందించారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, 5వ వార్డ్ కౌన్సిలర్ అరుణ, ఎంఈఓ దూసరగుపతి,ఇస్కాన్ సిరిసిల్ల ఇంచార్జ్ ప్రాణనాథ అత్యుత దాస్, పద్మశాలి కళ్యాణ భవనం సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుడ్ల రవి, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు సాయి, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు కోడం అశోక్ పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు..ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు జిల్లా స్థాయిలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# డి టి ఎఫ్ నూతన మండల శాఖ ఎన్నిక



**అధ్యక్షులుగా కీర్తి నాగయ్య ఎన్నిక**

**కేసముద్రం, నేటిధాత్రి:** డిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ సమావేశం జడ్పిహెచ్ఎస్ స్టేషన్ కే సముద్రంలో మండల అధ్యక్షులు కీర్తి నాగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సమావేశంలో కేసముద్రం మండల నూతన శాఖను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీలో అధ్యక్షులుగా కీర్తి నాగయ్య ఉపాధ్యక్షులు ఎం యాకాంబరం మరియు కె. వీరారెడ్డిప్రధాన కార్యదర్శిగా డి మదన్మోహన్, కార్యదర్శులుగా డి మల్లేశం మరియు ఆర్ శివరాజ్ జిల్లా కౌన్సిలర్ గా జి శ్రీనివాస్ మరియు ఎం భీముడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ డి రవీందర్. మెంబెర్ ఎస్ రవి మరియు సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఇట్టి ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి దేవేందర్ రాజు మరియు ఎన్నికల పరిశీలకులుగా ఎం భీముడు వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి నివేదికను తెప్పించుకొని సత్వరమే అమలు చేయాలని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను త్వరగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల పరిశీలకులు భీముడు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే నిలిపివేయాలి మరియు సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలి పెండింగ్ డిఏలను సత్వరమే చెల్లించాలి అని డిమాండ్ చేశారు.మండల అధ్యక్షులు కీర్తి నాగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వారి మూల వేతనం నుండి 1.5 శాతం, ని కట్ చేయకుండా ప్రభుత్వమే నిధిని ఏర్పాటు చేసి హెల్త్ కార్డులను ఇష్యూ చేయాలి.అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి బి హరికిషన్ తదితరులు హాజరయ్యారు.

# బల్దియాపై గులాబీ జెండా ఎగురవేస్తాం మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

**శేరిలింగంపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు**

**రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా**



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** కూకట్‌పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను చందానగర్‌లో పార్టీ శ్రేణులు అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అభిమానుల కోలాహలం మధ్య నవత రెడ్డి భారీ కేక్‌ను కట్ చేసి, ఎమ్మెల్యే కృష్ణారావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణారావు నాయకత్వంలో తిరుగులేని శక్తిగా.. ఈ సందర్భంగా బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ.. మాధవరం కృష్ణారావు వంటి సమర్థవంతమైన, అనుభవజ్ఞుడైన నాయకుడి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే జీహెచ్ఎంసీ (+ఎవీజ) ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లను కైవసం చేసుకుని, బల్దియాపై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆమె స్పష్టం చేశారు. కార్యకర్తలంతా సైనికుల్లా కదిలి పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం వేడుకలకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల కోసం నిర్వాహకులు భారీ ఎత్తున భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన విభాగం నేతలు మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు.

# తిరుపతి జిల్లా అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధం..

**టీడీపీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి...**



**తిరుపతి, నేటిధాత్రి:** నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ తిరుపతి పార్లమెంట్ కో ఆర్డినేటర్ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో "తిరుపతి జిల్లా అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి మరియు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి తుడా చైర్మన్, టీడీపీ తిరుపతి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సమావేశంలో తిరుపతి జిల్లాలో అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుపై చర్చ జరిగింది..ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన పార్టీ కమిటీతో పాటు అనుబంధ విభాగాలు కూడా ఎంతో కీలకమని, తెలుగు మహిళ, తెలుగు యువత, బిసి, ఎస్సీ, ఎస్టీ సెల్, వాణిజ్య విభాగం.. ఇలా మరిన్ని అనుబంధ విభాగాలు ఏర్పాటు చేసి, పార్టీకి ఎప్పటినుండో కష్టపడి పనిచేసిన వారికి ఈ కమిటీల్లో సముచిత స్థానం కల్పించడంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం వస్తుందని, దీనిద్వారా తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని తెలియజేశారు..



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.



"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**


# "నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# డయాబెటిస్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే మూలికలు..



మారిన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా తలెత్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ కూడా ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. డయాబెటిస్ బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిందే. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండడం వల్ల శరీరంలో ఇతర అవయవాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కనుక డయాబెటిస్ ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రకాల మూలికలను వాడడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడడంతో పాటు తీపి తినాలన్న కోరిక కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మూలికలను తీసుకోవడం వల్ల అడాప్టోజెన్ ఒత్తిడి తగ్గడంతో పాటు జీవక్రియ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచే మూలికలు ఏమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం. బ్లడ్ షుగర్ మానిటర్స్

### మెంతులు, దాల్చిన చెక్క..

రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మెంతులు మనకు ఎంతో సహాయపడతాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీతో పాటు ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు, శరీర జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం, మెంతులను నానబెట్టి తీసుకోవడం, వంటల్లో మెంతులను వాడడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సామర్థ్యం పెరుగుతుంది. భోజనం తరువాత వచ్చే గ్లూకోజ్ స్పైక్స్ తగ్గుతాయి. ఓట్ మీల్, స్మూతీ, మసాలా టీ వంటి వాటితో దాల్చినచెక్క పొడిని కలిపి తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే దాల్చిన చెక్క ప్రతికూల ప్రభావాలను కూడా చూపిస్తుంది కనుక దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా అవసరం.

### పొడపత్రి, కాకరకాయ..

అలాగే మధునాశిని అని పిలువబడే మూలికను తీసుకోవడం వల్ల తీపి తినాలనే కోరిక తగ్గుతుంది. దీనిని పొడపత్రి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క ఆకులను నమలడం లేదా టీ లో వేసి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కాకరకాయ కూడా మనకు సహాయపడుతుంది. పరగడుపున కాకరకాయ జ్యూస్ తాగడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమలడం లేదా కషాయం చేసి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్తాయిలు సమతుల్యంగా ఉంటాయి. తులసి ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కార్టిసాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలోవెరా జ్యూస్ ను తాగడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్యూస్ మాత్రమే కాకుండా అలోవెరా సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

### జాగ్రత్తలు తప్పనిసరి..

మనుపసుపు అనే మూలిక కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీనిని దారుహరిద్ర అని కూడా పిలుస్తారు. దీనిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. వేపను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగా తగ్గుతాయి. వేపను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. ఈ విధమైన మూలికలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మూలికలను తీసుకునే విషయంలో జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ మూలికలను తీసుకోవడం నెమ్మదిగా ప్రారంభించాలి. మొదటగా ఒక్క మూలికను మాత్రమే తీసుకోవాలి. మన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాజాగా, పొడిగా లేదా టీ రూపంలో తీసుకోవాలి. వేప, కాకర వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. డయాబెటిస్ కు ముందు నుండే మందులు వాడే వారు ఈ మూలికలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేస్తూ ఈ మూలికలను తీసుకోవడం వల్ల మరిన్ని మంచి ఫలితాలను చూడవచ్చు.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులుసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**

చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్ధకానికి చెక్..**

చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్ధకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్ధకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**

చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్‌ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్‌ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# కలిపి తీసుకుంటే కష్టమే!



మాంసాహారం, పాలు ఒకేసారి తీసుకోవద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం మాంసాహారం–పాలను ‘విరుద్ధ ఆహారం’గా పిలుస్తారట. అందుకే, ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే లేనిపోని ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఇందుకు కారణాలు చెబుతూ.. మాంసం వేడిచేసే గుణాన్ని కలిగి ఉంటుంది. పాలు చలువ చేస్తాయి. కాబట్టి, ఈ రెండూ కలిపి తీసుకున్నప్పుడు జీర్ణ ప్రక్రియలో అసమతుల్యత ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా.. పాలు, మాంసంలో ప్రొటీన్స్, పోషకాలు రెండూ అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి, ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం వల్ల.. జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. కడుపు ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పి, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు. కొందరిలో గుండెల్లో మంట కూడా వస్తుందట. కాబట్టి, మాంసాహారం తిన్న తర్వాత కనీసం 2 నుంచి 3 గంటల విరామం ఇచ్చిన తర్వాతే పాలు తాగడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక చేపలు తిన్న తర్వాత పాలు తాగితే.. తీవ్రమైన అలర్జీలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

# ఓట్స్ ను రోజూ తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే.. మిస్ చేసుకోకుండా తినండి..!



మన ఆరోగ్యానికి మేలు చేసే తృణ ధాన్యాలల్లో ఓట్స్ కూడా ఒకటి. వీటిలో బీటా గ్లూకాన్ అని పిలువబడే కరిగే ఫైబర్ తో పాటు అవెనాంత్రామైడ్స్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, షుగర్ ను అదుపులో ఉంచడంలో, బరువును తగ్గించడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో ఇలా అనేక రకాలుగా ఓట్స్ మనకు సహాయపడతాయి. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఓట్స్ ను ఆహారంగా తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

ఓట్స్ ను తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ఫైబర్ పేగుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను బంధిస్తుంది. తద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. వీటిని తరచూ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ దాదాపు 5 నుండి 10 శాతం వరకు తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ ను తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ రక్తంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరగకుండా ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చు తగ్గులు రాకుండా ఉంటాయి. అలాగే ఓట్స్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ ధమనుల ఆరోగ్యానికి మద్దతును ఇస్తుంది. దీంతో సిస్టోలిక్ బిపి అదుపులో ఉంటుంది. ఓట్స్ ను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల సిస్టోలిక్ బీపీ 2 నుండి 3 ఎమ్ఎమ్ హెచ్‌జి వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బరువు తగ్గాలంటే..

అధిక రక్తపోటుతో బాధపడే వారు ఓట్స్ ను రోజూ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఓట్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. దీంతో మనం క్యాలరీలను తక్కువగా తీసుకుంటాం. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఓట్స్ ను తీసుకోవడం వల్ల పేగులో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఓట్స్ లో మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఇలా అనేక రకాలుగా ఓట్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మనం అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని వైద్యులు తెలియజేస్తున్నారు. విటమిన్ సప్లిమెంట్లు

# షుగర్, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారా..? అయితే ఫైబర్ అధికంగా ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..!

డయాబెటిస్ తో బాధపడే వారు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వారు తీసుకునే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేలా, శరీరానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాల లాగా కాకుండా ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. గ్లూకోజ్ శోషణ నెమ్మదించేలా చేస్తుంది. ఇక ఫైబర్ లో కూడా కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండు రకాలు ఉన్నాయి. డయాబెటిస్ ఉన్న వారు రోజుకు 22 నుండి 35 గ్రాముల ఫైబర్ ను తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఫైబర్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తీసుకోదగిన ఫైబర్ అధికంగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### అవకాడో, బెర్రీ పండ్లు..

డయాబెటిస్ తో బాధపడే వారు అవకాడోను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దాదాపు 100గ్రాముల అవకాడోలో 6.7 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ తో పాటు అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ కొవ్వులు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడే వారికి అవకాడో ఒక మంచి పండు అని చెప్పవచ్చు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి పండ్లల్లో చక్కెరలు తక్కువగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. 100గ్రాముల రాస్ప్బెర్రీల్లో 6.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిని



తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అదేవిధంగా పియర్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని తొక్కతో తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. మధ్యస్థంగా ఉండే ఒక పియర్ పండును తినడం వల్ల దాదాపు 6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. మధుమేహ నిర్వహణకు ఈ పండు ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బ్రోకలీ, పచ్చి బఠానీలు..

ఇక డయాబెటిస్ తో బాధపడే వారు బ్రోకలీని కూడా తీసుకోవచ్చు. ఒక కప్పు బ్రోకలీలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బ్రోకలీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి, శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. పచ్చిబఠాణీల్లో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు పచ్చిబఠాణీలలో దాదాపు 8.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. కనుక భోజనంలో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అదే విధంగా డయాబెటిస్ ఉన్న వారు ఓట్స్ ను, బార్లీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు ఉడికించిన బార్లీలో 6 గ్రాములు, అరకప్పు ఓట్స్ లో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. డయాబెటిస్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చక్కెర స్థాయిలల్లో వచ్చే హెచ్చుతగ్గులు రాకుండా నివారించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చిలగడదుంపలను ఇలా తింటున్నారా..? అయితే షుగర్ లెవల్స్ పెరుగుతాయి జాగ్రత్త..!

మన ఆరోగ్యానికి మేలు చేసే దుంప జాతి ఆహారాల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి సహజంగానే తీపి రుచిని కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని కాల్చుకుని, వేయించి, ఉడికించి అనేక రకాలుగా ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే వీటిని వండే విధానమే రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వాటిని ఎక్కువగా ప్రాసెసింగ్ చేయడంతో పాటు కొన్ని వంట పద్దతుల కారణంగా చిలగడదుంపల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుందని అలాంటి సమయంలో వాటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

### వేయిస్తే చక్కెరతో సమానం..

చిలగడదుంపను వండే విధానం గ్లైసెమిక్ ఇండెక్స్ ను ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. చిలగడదుంపను కాల్చి వంట చేస్తూ ఉంటారు. తొక్క తీసి కాల్చడం వల్ల దీని గ్లైసెమిక్ ఇండెక్స్ 94 వరకు చేరుకుంటుంది. తద్వారా ఇవి అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల్లో చేరిపోతాయి. కాల్చిన చిలగడదుంపలతో పాటు తెల్లబియ్యం, బంగాళాదుంపలు వంటి వాటిని కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరుగుతాయి. కాల్చిన చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ షుగర్ వ్యాధి గ్రస్తులు వీటిని కాల్చి తీసుకోకపోవడమే మంచిది. అలాగే చిలగడదుంపలను వేయించడం కూడా మంచిది కాదు. వేయించడం వల్ల వాటిలో ఉండే స్టార్చ్ నిర్మాణం మారుతుంది. వేయించడం వల్ల ఇవి చక్కెరతో సమానంగా మారిపోతాయి. అంతేకాకుండా వేయించడం



వల్ల నూనె కారణంగా వచ్చే అధిక క్యాలరీలు కూడా శరీరంలోకి వెళ్తాయి. దీంతో ఆరోగ్యప్రయోజనాలు తగ్గుతాయి. రక్తంలో చక్కెర, బరువు పెరిగే అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటిని వేయించి తీసుకోకపోవడమే మంచిది.

### ఉడికించి తినడం మంచిది..

చిలగడదుంపలను ఉడికించి తీసుకోవడం అన్నింటి కంటే మంచి పద్దతని నిపుణులు చెబుతున్నారు. ఉడికించడం వల్ల చిలగడదుంపలు సాధారణం నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా ఎక్కువగా ప్రభావితం చేయవు. ఎక్కువ సమయం ఉడికించడం వల్ల వాటి స్టార్చ్ నిర్మాణంలో మార్పులు వస్తాయి. అలాగే ఉడికించడం వల్ల ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. కనుక షుగర్ వ్యాధి గ్రస్తులతో పాటు ఇతరులు కూడా వీటిని ఉడికించి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.
అలాగే వీటిని బేక్ చేసి కూడా తీసుకోవచ్చు. బేక్ చేయడం వల్ల ఇవి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు లేదా ప్రోటీన్ తో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి వీటిని వండే విధానంలో వచ్చే తేడాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయని వైద్యులు చెబుతున్నారు. చిలగడదుంపలను కాల్చి, వేయించి తీసుకోవడానికి బదులుగా ఉడికించి, బేక్ చేసి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని వారు సూచిస్తున్నారు.




# దూసుకు వస్తున్న ఎఐ... అప్రమత్తతే ముఖ్యం!

## యువత భవిష్యత్తుపై ప్రపంచం ఆలోచించాల్సిన సమయం

డెస్క్, నేటిధాత్రి:
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో దాని దుష్ప్రభావాలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రముఖ కంపెనీలు, నిపుణులు ఎఐ వల్ల పెద్ద ముప్పు తలెత్తే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా నిరుద్యోగం పెరిగే ప్రమాదంపై చర్చ తీవ్రంగా సాగుతోంది.

న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026 సందర్భంగా ఎఐ వల్ల కలిగే నష్టాలను ప్రధానంగా చర్చించి ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. స్వదేశీ పునాదులపై ప్రాథమిక సాంకేతిక వ్యవస్థను నిర్మించుకోవడం భవిష్యత్తుకు మేలు చేస్తుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ఉద్యోగాలపై ముప్పు

ఎఐ కారణంగా అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి ముందుగానే విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని సూచనలు వెల్లువెత్తుతున్నాయి.

భారత్‌ను గ్లోబల్ సౌత్ సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సదస్సు నిర్వహిస్తున్నప్పటికీ, దానికి అవసరమైన పునాది స్థాయి మౌలిక వసతులు ఇంకా పరిమితంగానే ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు.

### అమెరికా–చైనా దూసుకుపోతే... భారత్ ఆలోచన దశలోనే

అమెరికా, చైనా దేశాలు భారీగా పెట్టుబడులు పెట్టి పరిశోధనలు విస్తరిస్తున్నాయి. కానీ భారత్‌లో ఫౌండేషన్ మోడల్స్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్లు, చిప్ తయారీ వంటి కీలక అంశాలు ఇంకా అభివృద్ధి దశలోనే ఉన్నాయి.

నీతిఆయోగ్ నివేదిక ప్రకారం ఎఐ రంగంలో భారత్ పూర్తి స్థాయి సిద్ధత సాధించడానికి మరో 10–20 సంవత్సరాలు పట్టే అవకాశముందని అంచనా.

### 2047 లక్ష్యం– సూపర్ పవర్ భారత్

ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ –
భారత్ కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా సృష్టికర్తగా ఎదిగి, ఎఐ విప్లవంలో నాయకత్వం వహించే స్థాయికి చేరుతుందని తెలిపారు. యువతకు ఎఐ కొత్త అవకాశాలు తెరుస్తుందని, వివిధ రంగాల సమస్యలకు పరిష్కారాలు అందిస్తోందని చెప్పారు.
గోప్యత, డీప్‌ఫేక్‌లు, న్యాయవ్యవస్థలో ఆందోళనలు
ఎఐ విస్తరణతో పాటు కొన్ని తీవ్రమైన ప్రమాదాలు కూడా కనిపిస్తున్నాయి:
వ్యక్తిగత గోప్యతకు ముప్పు

### మీడియా, రాజకీయాల్లో డీప్‌ఫేక్‌లు

న్యాయవ్యవస్థలో జాగ్రత్త అవసరం
ఆరోగ్యరంగంలో నిర్ణయాల నమ్మకంపై సందేహాలు
పెద్ద టెక్ కంపెనీల డేటా ఆధిపత్యం
ఈ నేపథ్యంలో పారదర్శక చట్టాలు, డేటా రక్షణ విధానాలు, నైతిక నియంత్రణలు అత్యవసరమని నిపుణులు పేర్కొంటున్నారు.


### సాంకేతిక లోపాలు --- ప్రతిష్టకు దెబ్బ

ఢిల్లీ సదస్సులో జరిగిన సాంకేతిక లోపాలు, విదేశీ తయారీ రోబోను స్వదేశీ ఆవిష్కరణగా ప్రకటించిన ఘటన అంతర్జాతీయ వేదికపై విమర్శలకు దారి తీసింది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు అవసరమని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

### సారాంశం

ఎఐ అభివృద్ధి అనివార్యం. కానీ
నిరుద్యోగం, గోప్యత, నైతికత, డేటా భద్రత
వంటి అంశాలపై ముందస్తు చర్యలు తీసుకుంటేనే దేశానికి మేలు జరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
యువశక్తిని సద్వినియోగం చేసుకుంటూ ---
డేటా సెంటర్లు, చిప్ తయారీ, స్వదేశీ మోడల్స్‌పై దృష్టి సారించాల్సిన సమయం ఇదే.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



## ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి : జక్కి శ్రీకాంత్



వర్ధన్నపేట, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో నల్లబెల్లి గ్రామం సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో చత్రపతి వీర శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని శోభయాత్ర బైక్ యాత్రను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి యువత ఐక్యత చాటే విధంగా





బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శమని శివాజీ మహారాజ్ చూపిన మార్గాన్ని ఎంచుకొని రాజ్య స్థాపనకు కృషి చేస్తూ అతి చిన్న వయసులోనే యుద్ధ విద్యలు నేర్చి వీరత్వంలో ధీరత్వంలో అందరికీ ఆదర్శంగా నిలిచిన భారతదేశ మరాఠా సామ్రాజ్య రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠీరుడుగా పేరుగాంచిన భరతమాత నిజమైన హిందూ వాద రాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప నాయకుడు శివాజీ మహారాజ్ అనే అన్నారు మాతృస్వామ్య రాజ్యాన్ని పునర్స్థాపన కొరకై తల్లి జిజియా బాయ్ చెప్పిన మార్గంలో రాజ్యాన్ని నెలకొల్పిన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు ఆయన జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుండి గ్రామంలోని పురవీధులన్నీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు వివిధ పార్టీ నాయకులు హిందూ వాహిని కార్యకర్తలు,యువజన సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు



# వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

- ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం
- అధికారంలోకి రావడం ఖాయం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్దాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

# 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం
- 28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

- కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్
- ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు



రాయపూర్, నేటిధాత్రి:
ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

- ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం
- పేదలకు విద తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

# వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతినేలా కథనాలుల

## సాక్షి మీడియాకు రఘురామరాజు లీగల్ నోటీసులు




అమరావతి, నేటిధాత్రి:
సాక్షి మీడియాకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లీగల్ నోటీసులు జారీ చేశారు. తనకు వ్యతిరేకంగా కథనాలు రాయడంతోపాటు తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కథనాలు ఉంటున్నాయంటూ నోటీసులు పంపారు. గురువారం ఇందిరా టెలివిజన్ ఎండీ వైఎస్ భారతి రెడ్డి, ఎడిటర్, బ్యూరో చీఫ్, బోర్డు డైరెక్టర్లతో సహా సాక్షి మీడియా ప్రతినిధులకు లీగల్ నోటీసులు పంపించారు. నోటీసులను న్యాయవాది ఉమేశ్ చంద్ర జారీ చేశారు. తనకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో రఘురామ డిమాండ్ చేశారు. లేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా పరిహారంగా రూ.కోటి చెల్లించాలని, ఆ మొత్తాన్ని అమరావతి రైతులకు ఇవ్వాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీపై వైసిపి క్షమాపణలు చెప్పాలి

- కల్తీ జరిగిందని నాటి ఛైర్మన్లు సైతం అంగీకరించారు
- మండలిని తప్పు పట్టించిన వైసిపి సభ్యులు
- మంత్రి అచ్చన్నాయుడు ఆగ్రహం



అమరావతి, నేటిధాత్రి:
వైసిపి నేతలు క్షమాపణలు చెప్పిన తరవాతనే చర్చకు ప్రభుత్వం అంగీకరిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శాసనమండలిలో తిరుపతి లడ్డూలో కల్తీ జరుగలేదని వైసీపీ నాయకులు చెప్పింది అబద్ధమని మంత్రి ఆరోపించారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చ జరపాలంటే ముందు వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని మాజీ టీటీడీ ఛైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి స్పష్టంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. ఈ మేరకు వైసీపీపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. మూడు రోజుల నుంచి సంబంధం లేని విషయాలు తీసుకువచ్చి సభా సమయాన్ని వైసీపీ సభ్యులు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని అన్ని నివేదికలు నిర్ధారించాయని, అందుకే కూటమి ప్రభుత్వం పాత టెండర్లను రద్దు చేసి కొత్త టెండర్లను పిలిచిందని మంత్రి వివరించారు. కొత్త టెండర్లలో కిలో నెయ్యి 650 రూపాయలకు ఇచ్చారని చెప్పారు. కిలో నెయ్యి 350 రూపాయలకు ఎక్కడ ఇచ్చారో వైసీపీ సభ్యులు చూపించాలని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. హెరిటేజ్ డైరీ.. ఉన్నత ప్రమాణాలకు పెట్టింది పేరన్నారు మంత్రి. చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కుటుంబం సభ్యులకు అప్పగించారని తెలిపారు. ప్రభుత్వం నుంచి హెరిటేజ్‌తో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని పాలసీ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. కల్తీ నెయ్యి మీద చర్చకు అనుమతి ఇవ్వాలంటే, కల్తీ జరుగలేదని చెప్పిన వైసీపీ నాయకులు ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి ప్యాకెట్ అని చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. నెయ్యి కల్తీ కాలేదని చెబుతున్న వైసీపీ మాటలన్నీ కల్తీ మాటలే అని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999